


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162


**కొండా సురేఖకు బుజ్జగింపులు... కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఫోన్**




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 246 | శనివారం 12 - 09 -2026 | పేజీలు : 12 | వెల-3





# శాంతిభద్రతలే లక్ష్యం

## 'త్రిశూల్' ఆపరేషన్‌కు సీఎం చంద్రబాబు ఆదేశం

- డ్రగ్స్, మహిళలపై వేధింపులు, రోడ్డు ప్రమాదాల నిర్మూలనే లక్ష్యం
- సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై కఠిన చర్యలకు దిశానిర్దేశం
- రాష్ట్రంలో నేరాల రేటు 14 శాతం తగ్గిందన్న ముఖ్యమంత్రి
- రోడ్డు ప్రమాదాల్లో ఏపీ దేశంలోనే మొదటి స్థానంలో ఉందని ఆవేదన



రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో భాగంగా ఎస్పీలు, కలెక్టర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో 'త్రిశూల్' పేరుతో ప్రత్యేక కార్యాచరణకు ఆయన శ్రీకారం చుట్టారు. 'జీరో డ్రగ్స్, మహిళలపై వేధింపుల పట్ల జీరో టాలరెన్స్, జీరో మిగతా2లో

# ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సముద్ర భద్రత కీలకం




- ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సముద్రయాన స్వేచ్ఛ, నావికుల భద్రత అత్యంత ముఖ్యం
- సముద్ర వాణిజ్యానికి పెరుగుతున్న అంతరాయాలపై ప్రధాని మోదీ ఆందోళన
- ప్రపంచ జీడీపీలో బ్రిక్స్ దేశాల వాటా 40 శాతానికి పెరిగిందన్న ప్రధాని

ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సముద్రయాన స్వేచ్ఛ, నావికుల భద్రత అత్యంత కీలకమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఇటీవల కాలంలో సముద్ర వాణిజ్యానికి, సరఫరా వ్యవస్థలకు (సప్లై చైన్స్) ఎదురవుతున్న అంతరాయాల పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సురక్షితమైన, పటిష్ఠమైన సరఫరా గొలుసులకు, నౌకాయాన స్వేచ్ఛకు భారత్ ఎప్పుడూ మద్దతు ఇస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన మిగతా2లో



# గణేశ్ మండపాలకు 9 రోజుల ఉచిత విద్యుత్

వినాయక చవితి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గణేశ్ మండపాలకు ఈ ఏడాది కూడా 9 రోజుల పాటు ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రకటించారు. సెప్టెంబర్ 14వ తేదీ నుంచి 22వ తేదీ వరకు ఉచిత తాత్కాలిక విద్యుత్ అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు మంత్రి గొట్టిపాటి ఓ ప్రకటన విడుదల చేశారు. అధీకృత గణేశ్ మండపాలకే ఉచిత విద్యుత్ వర్తిస్తుందని వెల్లడించారు.గ్రామీణ ప్రాంతాల్లో 3 కిలోవాట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మంత్రి చెప్పుకొచ్చారు. పట్టణ ప్రాంతాల్లో 5 కిలోవాట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని తెలిపారు. గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది 2లో

# పాఠశాలల్లో వంద శాతం ఫలితాలు సాధించాలి




## కలెక్టర్లకు మంత్రి లోకేశ్ ఆదేశం..

పాఠశాలల్లో వంద శాతం ఫలితాలు సాధించే దిశగా కలెక్టర్లు కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. బోర్డు పరీక్షల్లో ఉత్తీర్ణత శాతాన్ని మరింత పెంచేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్య అందేలా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. విద్యా ప్రమాణాల పెంపుతోపాటు పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధిపైనా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లా కలెక్టర్లతో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. విద్యాశాఖకు సంబంధించిన వివిధ అంశాలపై వారికి పలు మిగతా2లో



# పూర్తి పారదర్శకంగా డీఎస్సీ నిర్వహించాం

## దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చించు జగన్

- డీఎస్సీతో 16 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చామన్న కేశినేని చిన్ని
- డీఎస్సీకి, ఏపీపీఎస్సీకి మధ్య తేడా కూడా తెలియని వ్యక్తి జగన్ అని విమర్శ
- ఐదేళ్ల పాలనలో జగన్ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని మండిపాటు

ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం డీఎస్సీ పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహించి 16 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిందని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని స్పష్టం చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నిర్వహించిన ఈ మెగా డీఎస్సీపై వైసీపీ అధినేత జగన్, ఆ పార్టీ నేతలు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. డీఎస్సీపై బహిరంగ చర్చకు రావాలని లోకేశ్ సవాల్ విసిరినా మిగతా2లో

# నేతన్నలకు గుడ్‌న్యూస్..

## పెన్షన్ దరఖాస్తుకు తొలగిన కీలక అడ్డంకి..

- మాస్టర్ వీవర్ ఇచ్చే ధ్రువీకరణ పత్రం, వేతన వివరాలు ఇస్తే సరిపోతుందన్న సవిత
- బ్యాంక్ స్టేట్‌మెంట్ సేకరణలో కార్మికులు ఇబ్బంది పడుతున్నారన్న మంత్రి
- అర్హులైన నేతన్నలందరికీ పింఛన్లు ఇస్తామని హామీ



ఆంధ్రప్రదేశ్‌లో నేతన్నలకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. నేతన్న భరోసా పెన్షన్ పథకం దరఖాస్తు ప్రక్రియలో కీలక నిబంధన నుంచి సీఎం చంద్రబాబు సర్కార్ మినహాయింపు ఇచ్చింది. ఇకపై పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే నేతన్నలు బ్యాంకు ఖాతా స్టేట్‌మెంట్ సమర్పించాల్సిన అవసరం లేదని చేనేత, మిగతా2లో

# ఏపీ ఉద్యోగులకు గుడ్‌న్యూస్

- సెప్టెంబరు జీతంతో పెంచిన డీఏ
- 2025 జనవరి నుంచి 1.82 శాతం డీఏ అమలు
- 2024 జులై నుంచి 2.73 శాతం డీఏ
- 2028లో 1.82 శాతం డీఏ బకాయిలు
- పింఛనుదారులకూ ఇదే షెడ్యూల్‌లో బకాయిలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనుదారులకు ప్రభుత్వం తీపిక బురు చెప్పింది. రెండు డీఏలను విడుదల చేస్తూ ఆర్థిక శాఖ ఉత్త ర్వులు జారీ చేసింది. పెంచిన డీఏ లను సెప్టెంబరు నెల జీతంతో కలిపి చెల్లించాలని ఆదేశించింది. 2025 జనవరి 1 నుంచి 1.82 శాతం డీఏ అమల్లోకి రానుంది.

మిగతా2లో

# శాంతిభద్రతలే లక్ష్యం: 'త్రిశూల్' ఆపరేషన్‌కు సీఎం చంద్రబాబు ఆదేశం

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో భాగంగా ఎస్పీలు, కలెక్టర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో 'త్రిశూల్' పేరుతో ప్రత్యేక కార్యాచరణకు ఆయన శ్రీకారం చుట్టారు. 'జీరో డ్రగ్స్, మహిళలపై వేధింపుల పట్ల జీరో టాలరెన్స్, జీరో రోడ్డు ప్రమాదాలు' లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'త్రిశూల్' పేరుతో రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి, స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు, వ్యవస్థీకృతంగా సాగుతున్న వేధింపులపై ఉక్కుపాదం మోపాలని స్పష్టం చేశారు. ఈ అంశాలపై మంత్రుల కమిటీ లోతైన అధ్యయనం చేస్తుందని ఆయన తెలిపారు. సైబర్ నేరాల నియంత్రణ కోసం ప్రతి జిల్లాకు సాంకేతిక పరిజ్ఞానం కలిగిన 30 మంది కానిస్టేబుళ్లను కేటాయించినట్లు వెల్లడించారు. గంజాయి సహా మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక క్యాలెండర్ రూపొందించి విస్తృత ప్రచారం కల్పించాలని, విశాఖపట్నం, తిరుపతి, అమరావతి నగరాల్లో డీ-అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉండటంపై ఆవేదన వ్యక్తం చేసిన సీఎం, ప్రతి ప్రమాదాన్ని క్షుణ్ణంగా ఆడిట్ చేసి, అందుకు గల కారణాలను విశ్లేషించాలని అధికారు లను ఆదేశించారు. గత రెండేళ్లలో రాష్ట్రంలో నేరాలు 14 శాతం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు 29.2 శాతం తగ్గాయని చంద్రబాబు వివరి ంచారు. ప్రస్తుతం శిక్షల ఖరారు రేటు (కన్విక్షన్ రేటు) 47 శాతంగా ఉందని, దీనిని మరింత పెం చాలని సూచించారు. నేరం జరిగిన 30 నిమిషా ల్లోపే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకోవాలని, కేసుల సత్వర పరిష్కారానికి 'వన్ కోర్టు-వన్ కానిస్టేబుల్' విధానాన్ని పరిశీలించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సముద్ర భద్రత కీలకం

ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సముద్రయాన స్వేచ్ఛ, నావికుల భద్రత అత్యంత కీలకమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఇటీవల కాలంలో సముద్ర వాణిజ్యానికి, సరఫరా వ్యవస్థలకు (సప్లై చైన్స్) ఎదురవుతున్న అంతరాయాల పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సురక్షితమైన, పటిష్ఠమైన సరఫరా గొలుసులకు, నౌకాయాన స్వేచ్ఛకు భారత్ ఎప్పుడూ మద్దతు ఇస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన 'బ్రిక్స్ బిజినెస్ ఫోరమ్'లో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బ్రిక్స్ కూటమి ప్రాధాన్యం దినదినాభివృద్ధి చెందుతోందని మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచ జనాభాలో 50 శాతం, ప్రపంచ జీడీపీలో 40 శాతం, అంతర్జాతీయ వాణిజ్యంలో 25 శాతానికి పైగా వాటాను బ్రిక్స్ దేశాలు కలిగి ఉన్నాయని వివరించారు. ప్రపంచ జీడీపీ సుమారు 2.5 రెట్లు వృద్ధి చెందగా, బ్రిక్స్ దేశాల ఉమ్మడి జీడీపీ ఏకంగా 4.5 రెట్లు పెరిగిందని, ఇది ప్రపంచ సగటు వృద్ధి కన్నా దాదాపు రెట్టింపు అని వెల్లడించారు. బ్రిక్స్ దేశాలు సరికొత్త ఆవిష్కరణలకు కేంద్రాలుగా మారుతున్నాయని ప్రధాని ప్రశంసించారు. ఈ ఆర్థిక శక్తిని ప్రపంచానికి మేలు చేకూర్చే ఆచరణాత్మక పరిష్కారాలుగా మలచాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం బ్రిక్స్ సభ్య దేశాల మధ్య పెట్టుబడులు, వాణిజ్య భాగస్వామ్యాలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఇప్పటివరకు నిర్వహించిన బ్రిక్స్ బిజినెస్ ఫోరమ్‌లలో ఇదే అతిపెద్దదని, దీనికి భారత్ ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణమని పేర్కొన్నారు.

# పాఠశాలల్లో వంద శాతం ఫలితాలు సాధించాలి

అమరావతి: పాఠశాలల్లో వంద శాతం ఫలితాలు సాధించే దిశగా కలెక్టర్లు కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. బోర్డు పరీక్షల్లో ఉత్తీర్ణత శాతాన్ని మరింత పెంచేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్య అందేలా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. విద్యా ప్రమాణాల పెంపుతోపాటు పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధిపైనా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లా కలెక్టర్లతో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. విద్యాశాఖకు సంబంధించిన వివిధ అంశాలపై వారికి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. పాఠశాల భవనాలు పటిష్టంగా ఉండటంతోపాటు, నూతన నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలను వివిధ పరిశ్రమలతో అనుసంధానిస్తూ, వాటికి అవసరమైన నైపుణ్యాలను యువతకు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్య పూర్తయిన తర్వాత ఉద్యోగ అవకాశాలు లభించే విధంగా నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు 'నైపుణ్యం' వెబ్ పోర్టల్ ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలతోపాటు అవసరమైన స్కిల్ టూల్స్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నామని మంత్రి వెల్లడించారు. విద్యాసంస్థలు, పరిశ్రమలు, యువత మధ్య సమన్వయం పెంచడం ద్వారా ఉపాధి అవకాశాలను మరింత విస్తృతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. మరోవైపు, ఏపీలో అక్షరాస్యత పెంపుతోపాటు డిజిటల్, ఫైనాన్షియల్ లిటరసీపైనా విద్యాశాఖ దృష్టి సారించిందని లోకేశ్ తెలిపారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, స్వీయ రక్షణ చర్యలపైనా పాఠశాలల్లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాల్లో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. కరిక్యులమ్ మార్పుపై ఇప్పటికే రోడ్‌మ్యాప్‌ను రూపొందించుకుని ముందుకు సాగుతున్నామని తెలిపారు. విద్యార్థుల్లో భవిష్యత్ నైపుణ్యాలను పెంపొందించేలా విద్యా విధానంలో అవసరమైన మార్పులు చేపడుతున్నామని మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు.

# పూర్తి పారదర్శకంగా డీఎస్సీ నిర్వహించాం..
# దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చించు జగన్

ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం డీఎస్సీ పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహించి 16 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిందని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని స్పష్టం చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నిర్వహించిన ఈ మెగా డీఎస్సీపై వైసీపీ అధినేత జగన్, ఆ పార్టీ నేతలు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. డీఎస్సీపై బహిరంగ చర్చకు రావాలని లోకేశ్ సవాల్ విసిరినా జగన్ ఇంతవరకు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. త్వరలోనే లోకేశ్ నాయకత్వంలో మరో మూడు డీఎస్సీలను విజయవంతంగా నిర్వహించి తీరుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. డీఎస్సీ, ఏపీపీఎస్సీ నిర్వహణకు ఉన్న ప్రాథమిక వ్యత్యాసం కూడా తెలీని వ్యక్తి జగన్ అని కేశినేని చిన్ని ఎద్దేవా చేశారు. స్పోర్ట్స్ కోటాలో ప్రత్యేకంగా పరీక్షలు ఉండవని, ఆ కేటాయింపులు నేరుగా సర్టిఫికెట్ల ఆధారంగా, మెరిట్ ప్రకారం జరుగుతాయని తెలిసినా వైసీపీ అసత్యాలు ప్రచారం చేస్తోందన్నారు. ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న రామకృష్ణ అనే వ్యక్తికి డీఎస్సీలో ఉద్యోగం వస్తే, ఆయనకు రానట్లు సాక్షి పత్రికలో అబద్ధాలు రాశారని, ఆ బాధితుడు రామకృష్ణ స్వయంగా ఇక్కడే సజీవ సాక్ష్యంగా ఉన్నారని మీడియా ముందు ప్రదర్శించారు. ఐదేళ్ల పాలనలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వని జగన్, తొమ్మిది నెలలుగా కుంభకర్ణుడిలా నిద్రపోయి ఇప్పుడు గ్లోబల్ ప్రచారంతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత బాబాయి వివేకానందరెడ్డి హత్య కేసులో గొడ్డలిపోటును గుండెపోటుగా చిత్రీకరించడం, కోడికత్తి డ్రామాలు ఆడటం జగన్‌కు అలవాటేనని ఎంపీ ధ్వజమెత్తారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏపీపీఎస్సీ, గ్రూప్-1 నియామకాలలో జరిగిన భారీ అవకతవకలపై ప్రస్తుతం కోర్టు ఆదేశాల మేరకు విచారణ జరుగుతోందని తెలిపారు. ఆ అక్రమాల నివేదిక బయటకు వచ్చి తమ తప్పులు బయటపడతాయనే భయంతోనే డీఎస్సీపై వైసీపీ నేతలు బురద జల్లుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇచ్చిన సమాచారం తప్పని నిరూపించే దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని జగన్‌కు సవాల్ విసిరారు. ఇటువంటి దిగజారుడు రాజకీయాలు చేస్తే వచ్చే ఎన్నికల్లో జగన్ కనీసం ఎమ్మెల్యేగా కూడా గెలవలేరని జోస్యం చెప్పారు.

# కలెక్టర్లకు సీఎం చంద్రబాబు డెడ్‌లైన్లు..
# ప్రతి శాఖకు స్పష్టమైన లక్ష్యాలు

రాష్ట్రంలో పాలనను గాడిన పెట్టే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికార యంత్రాంగానికి స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. రెండు రోజుల పాటు నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో ప్రతి శాఖకు నిర్దిష్ట లక్ష్యాలను నిర్దేశిస్తూ, వాటిని పూర్తి చేయడానికి కచ్చితమైన గడువును ఖరారు చేశారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం నుంచి అభివృద్ధి పనుల వరకు ప్రతి అంశంలోనూ వేగం పెంచాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన భూ వివాదాలపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. దీర్ఘకాలిక భూ సమస్యలను 2027 మార్చి నాటికి పూర్తిగా పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న సెక్షన్-22ఏ దరఖాస్తులను 2026 అక్టోబర్ నాటికి క్లియర్ చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గృహ నిర్మాణం రంగంలో భాగంగా, 2027 మార్చి నాటికి 5.32 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని, టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు తక్షణమే అప్పగించాలని స్పష్టం చేశారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. 2028 డిసెంబర్ నాటికి ప్రతి గ్రామీణ ఇంటికీ కుళాయి కనెక్షన్ అందించాలని, అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలను యుద్ధప్రాతిపదికన కల్పించాలని సూచించారు. తాగునీటి సరఫరాకే ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని, జలవనరులను పునరుద్ధరించాలని జలవనరుల శాఖకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్య, ఉపాధి రంగాలపై ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. 2027 నాటికి రాష్ట్రంలో నూరు శాతం అక్షరాస్యత సాధించాలని, 50 లక్షల మంది యువతకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కోర్సులలో శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించారు. పరిశ్రమలను ప్రోత్సహించడం, 5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దడం, ఎంఎస్ఎంఈ పార్కులలో మౌలిక వసతులు కల్పించడం ద్వారా ఆర్థిక ప్రగతికి బాటలు వేయాలని సూచించారు. ఇంధన రంగంలో భాగంగా 9 లక్షల రూఫ్‌టాప్ సోలార్ యూనిట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ లక్ష్యాలన్నింటినీ నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, ప్రజలకు మెరుగైన పాలన అందించాలని కలెక్టర్లకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# గణేశ్ మండపాలకు 9 రోజుల ఉచిత విద్యుత్: మంత్రి గొట్టిపాటి

వినాయక చవితి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గణేశ్ మండపాలకు ఈ ఏడాది కూడా 9 రోజుల పాటు ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రకటించారు. సెప్టెంబర్ 14వ తేదీ నుంచి 22వ తేదీ వరకు ఉచిత తాత్కాలిక విద్యుత్ అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు మంత్రి గొట్టిపాటి ఓ ప్రకటన విడుదల చేశారు. అధీకృత గణేశ్ మండపాలకే ఉచిత విద్యుత్ వర్తిస్తుందని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో 3 కిలోవాట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మంత్రి చెప్పుకొచ్చారు. పట్టణ ప్రాంతాల్లో 5 కిలోవాట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని తెలిపారు. గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా ప్రత్యేక వెసులుబాటు కల్పిస్తున్నట్లు వివరించారు. అవసరమైన దరఖాస్తులు విద్యుత్ అధికారులకు సమర్పించాలని సూచించారు. విద్యుత్ భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని మంత్రి ఆదేశించారు. కనెక్షన్లు, వైరింగ్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని అధికారులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు.

# నేతన్నలకు గుడ్‌న్యూస్.. పెన్షన్ దరఖాస్తుకు తొలగిన కీలక అడ్డంకి..

ఆంధ్రప్రదేశ్‌లో నేతన్నలకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. నేతన్న భరోసా పెన్షన్ పథకం దరఖాస్తు ప్రక్రియలో కీలక నిబంధన నుంచి సీఎం చంద్రబాబు సర్కార్ మినహాయింపు ఇచ్చింది. ఇకపై పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే నేతన్నలు బ్యాంకు ఖాతా స్టేట్‌మెంట్ సమర్పించాల్సిన అవసరం లేదని చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు. బ్యాంకు స్టేట్‌మెంట్‌కు బదులుగా మాస్టర్ వీవర్ ధ్రువీకరణ పత్రంతో పాటు వేతన వివరాలు అందిస్తే సరిపోతుందని స్పష్టం చేశారు. దీని వల్ల అర్హత ఉన్న నేతన్నలు దరఖాస్తు ప్రక్రియలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగనున్నాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా 50 ఏళ్లు నిండిన అర్హులైన నేతన్నలందరికీ పెన్షన్లు అందిస్తామని మంత్రి సవిత వెల్లడించారు. అర్హత ఉన్న నేతన్నలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. నేతన్నల సంక్షేమం, వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని తెలిపారు. నేతన్నలకు ఆర్థికంగా మేలు జరిగేలా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోందని మంత్రి సవిత చెప్పారు.

# ఏపీ ఉద్యోగులకు గుడ్‌న్యూస్..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనుదారులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. రెండు డీఏలను విడుదల చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. పెంచిన డీఏలను సెప్టెంబరు నెల జీతంతో కలిపి చెల్లించాలని ఆదేశించింది. 2025 జనవరి 1 నుంచి 1.82 శాతం డీఏ అమల్లోకి రానుంది. దీనికి సంబంధించిన 20 నెలల బకాయిలను 2028లో నాలుగు విడతల్లో చెల్లించనున్నారు. జనవరి, మార్చి, మే, జులై నెలల్లో బకాయిలు జమ చేయనున్నారు. అలాగే 2024 జులై 1 నుంచి 2.73 శాతం డీఏ చెల్లించనున్నారు. దీనికి సంబంధించిన 26 నెలల బకాయిలను 2027లో నాలుగు విడతల్లో అందించనున్నారు. ఏప్రిల్, జూన్, ఆగస్టు, అక్టోబరు నెలల్లో బకాయిలు చెల్లించనున్నారు. పింఛనుదారులకు కూడా ఇదే విధానంలో డీఏ బకాయిలను చెల్లించాలని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీంతో ఉద్యోగులు, పింఛనుదారులకు సెప్టెంబరు జీతంతోనే పెరిగిన డీఏ ప్రయోజనం అందనుంది.



నంది పత్రిక

శనివారం 12 - 09 -2026

# కుష్టు రహిత సమాజమే లక్ష్యం...

## జిల్లా వైద్యాధికారి. డాక్టర్. యుగంధర్

**కడప నంది పత్రిక ప్రతినిధి సెప్టెంబర్ 11** ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో రావులపల్లి సచివాలయం నందు కుష్టి వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమం ప్రారంభం జరిగింది ఈ కార్యక్రమం సెప్టెంబర్ 11వ తేదీ నుండి సెప్టెంబర్ 24వ తేదీ వరకు జరుగుతుంది దీనికి ప్రజలందరూ సహకరించవలసిందిగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ యుగంధర్ మరియు జిల్లా లెప్రసీ ఎయిడ్స్ టీబీ అధికారి డాక్టర్ రవి బాబు మరియు ఖాజీపేట వైద్యాధికారి డాక్టర్ ఇళయ రాణి పిలుపునిచ్చారు ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి మాట్లాడుతూ ముందస్తు గుర్తింపు సకాలంలో చికిత్స మరియు సమగ్ర కమ్యూనిటీ మ్యాపింగ్ ద్వారా కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా స్క్రీనింగ్ డ్రైవ్ చేపట్టబడింది అని ఆరోగ్యశాఖ ప్రత్యేక వైద్య బృందాలు గుర్తింపు పొందిన సామాజిక ఆరోగ్య కార్యకర్తలు ఆశలు మరియు బహుళ ప్రయోజనం ఆరోగ్య సిబ్బందిని ఇంటింటికి వెళ్లి స్క్రీనింగ్ చేయడానికి నియమించింది అరికట్టడం కోసం దాగి ఉన్న కేసులను గుర్తించడం అధిక ముప్పు ఉన్న ప్రాంతాలను మ్యాప్ చేయడం బాధిత వ్యక్తులకు వెంటనే ఉచిత మల్టీడ్రగ్ థెరపీ అందించడం ఈ ప్రచారం యొక్క ముఖ్య ఉద్దేశం స్పర్శ కోల్పోయిన లేత రంగు చర్మపు మచ్చలు మచ్చలపై చెమట పట్టకపోవడం వెంట్రుకలు రాలిపోవడం చేతులు లేదా కాళ్లలోని నరాలలో వాపు లేదా నొప్పి ఉండటం చేతులు కాళ్లలో తిమ్మిర్లు లేదా పట్టు కోల్పోవడం వంటి ముందస్తు లక్షణాల కోసం కుటుంబ సభ్యులను స్క్రీనింగ్ చేస్తారు నిర్ధారణ ఆయన కేసులకు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో వెంటనే ఉచిత మందులు కౌన్సిలింగ్ మరియు అవసరమైతే రీ కంస్ట్రక్టివ్ సర్జరీ సదుపాయాలు కల్పిస్తారు ఆరోగ్య సిబ్బంది తమ ఇళ్ళను సందర్శించే సమయంలో ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. అదేవిధంగా ఫ్రైడే




ఫ్రైడే కార్యక్రమం గురించిన సమగ్ర సమాచారం అందించారు ఇందులో భాగంగా సీజనల్ వ్యాధులైన డెంగ్యూ మలేరియా మరియు చికెన్ గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే ప్రాణాంతక వ్యాధులను అరికట్టడానికి ప్రతి శుక్రవారం ఒక ప్రత్యేక పారిశుద్ధ్య రోజుగా ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలతో కలిసి తమ పరిధిలోని గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతారు ఇళ్లలో మరియు చుట్టుపక్కల నిల్వ ఉన్న నీటిని తనిఖీ చేసి నీటి నిల్వలు తొలగించడం గృహాలలో వాడే కూలర్లు పూల కుండీలు పాత టైర్లు కొబ్బరి చిప్పలు ప్లాస్టిక్ కప్పులలో నిలువ ఉన్న నీటిని పారబోయించేలా చూస్తారు మురుగునీటి నిల్వలు నిలిచిపోయిన చిన్నపాటి గుంటలలో దోమల లార్వాలు పెరగకుండా ఉండేందుకు బ్లీచింగ్ పౌడర్ చల్లించడం ఆయిల్ బాల్స్ వేయడం లేదా కెమికల్ స్ప్రే చేయించడం వంటి దోమల నివారణ కార్యక్రమాలు ర్యాలీల ద్వారా కమ్యూనిటీ సమావేశాల ద్వారా ఏర్పాటు చేస్తారు తనిఖీ సమయంలో ఎవరికైనా విపరీతమైన జ్వరం లేదా ఇతర డెంగ్యూ మలేరియా లక్షణాలు ఉంటే వారిని గుర్తించి రక్త నమూనాలు సేకరించి తదుపరి చికిత్స కోసం సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపుతారు ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసీ ఎయిడ్స్ టిబి ఆఫీసర్ రవి బాబు ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇళయరాణి, ఫిజియోథెరపిస్ట్ విక్టర్ మనోహర్ , లెప్రసీ డీపీఎంవో సురేష్ ఆరోగ్య విస్తరణ అధికారి నాగభూషణం,సూపర్వైజర్స్ కృష్ణప్రియ, శోభన్ బాబు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, ఏఎన్ఎం వెంకటసుబ్బమ్మ, గంగాదేవి, ఆశాలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# కడప అగ్నిమాపక శాఖ నూతన వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రెడ్డప్ప మాధవి టిడిపి జోనల్ కోఆర్డినేటర్ రెడ్డప్ప శ్రీనివాస్ రెడ్డి...



**నంది ప్రతినిధి, సెప్టెంబర్ 11, కడప జిల్లా.** కడప నగర ప్రజల భద్రత అత్యవసర సేవలను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో విపత్తు నివారణ అగ్నిమాపణ శాఖ కేటాయించిన నూతన ఆధ్యాత్మిక ఫై ఇంజన్ వాహనాన్ని ప్రభుత్వ విప్ & కడప శాసనసభ్యురాలు రెడ్డప్ప మాధవి, టిడిపి జోనల్ కోఆర్డినేటర్ రెడ్డప్ప శ్రీనివాస్ రెడ్డి పూజా కార్యక్రమం నిర్వహించి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నగరంలో ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించేందుకు ఫైర్ డిపార్ట్మెంట్కు ఆధునిక సదుపాయాలు ఎంత అవసరమని పేర్కొన్నారు, ప్రజలకు అత్యవసర సమయాల్లో వేగంగా సమర్థవంతంగా సేవలందించేందుకు ఈ వాహనం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారులు, సిబ్బంది మరియు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు



# జిల్లా వ్యాప్తంగా చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి సంక్షేమ పథకాల అమలు చేయాలి మున్సిపల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం విజయ భాస్కర్ డిమాండ్




కడప జిల్లాలో దాదాపు 2022 నుంచి ఆప్కాస్ లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులు చనిపోతే ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని హ్యూమానిటీ గ్రౌండ్ కింద గతంలో కమిషనర్ గారు మరియు కలెక్టర్ గారు మున్సిపల్ కార్మికులు వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ ఉద్యోగాలు ఇచ్చేవారు. ఇప్పుడు కడప నగర పాలక సంస్థలో మరియు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రొద్దుటూరు బద్వేల్ జమ్మలమడుగు మైదుకూరు, రాజంపేట మొదలగు ప్రాంతాలలో కార్మికులు చనిపోతే వారి కుటుంబంలో ఉద్యోగాలు ఇవ్వడానికి అధికారులకు ఇష్టం లేదా ఏమో అర్థం కావడం లేదు అని వారి కుటుంబ స్థితి గతి ని చూసి గతంలో ఉండే కమిషనర్లు అధికారులు ఇస్తుండేవారు. ఇప్పుడున్న అధికారులు కార్మికులు చనిపోతున్న కూడా పట్టించుకునే పరిస్థితిలో ఉన్నారు ఇదే విధంగా కొనసాగితే జిల్లావ్యాప్తంగా అన్ని ప్రజా సంఘాలు కలుపుకొని కడప కలెక్టర్ ఆఫీసును ముట్టడి చేస్తామని.అదేవిధంగా కడప నగరపాలక సంస్థలో దాదాపు ఆరు నెలల నుంచి పనిచేస్తున్న్.లక్ష్మిరెడ్డి. బొజ్జ వెంకటసుబ్బారెడ్డి వి ప్రశాంత్ మొదలగు వారికీ దాదాపు 6 నెలల వేతనాలు ఇవ్వాలి. వారిని తీసుకున్న అధికారులు వారికి వేతనాలు ఇవ్వాలి లేదా పని చేయించుకున్న ఏ ఈ డి ఈ వారైనా ఇవ్వాలి లేనిపక్షంలో కడప కార్పొరేషన్ వద్ద ఆందోళన చేస్తామని వారిని పనిలో కొనసాగించుకుంటే వారికి వేతనాలు ఇచ్చి ఇంటికి పంపించాలని తెలుపుతున్నాము అదేవిధంగా కూటమి ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు వారు గుర్తు చేశారు ఎన్నికల ముందు మున్సిపల్ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఒక్క పారిశుద్ధ కార్మికులు మాత్రమే ఇచ్చి ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులకు ఇవ్వడం చాలా దుర్మార్గమని వారు వాపోయారు. కూటమి లో ఉన్న గౌరవ పవన్ కళ్యాణ్ గారు కడప నగరం కొస్తే కడప నగరంలో ఆయనకు వినతిపత్రం ఇచ్చి మాకు వేతనాలు పెంచాలి సంక్షేమ పథకాలు ఇవ్వాలని మేము ఆరోజు చెప్పడం జరిగింది అయన హామీ ఇవ్వడం జరిగింది ఇచ్చిన హామీ అమలు చేస్తామని చెప్పి ఈరోజు చేయకుండా ఉన్నారు అదేవిధంగా విద్య శాఖ మంత్రులు గౌరవ నారా లోకేష్ గారు తల్లికి వందనము మేము అందరికీ ఇస్తున్నామని చెప్పడము చాలా దుర్మార్గము రాష్ట్రంలో పారిశుద్ధ కార్మికులే కాదు పారిశుద్ధ్య కార్మికులతో పాటు ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులు కూడా దైన పరిస్థితిలో పనిచేస్తున్నారని వారు చేసే పని వారికి అనారోగ్యంతో కూడా గురి అవుతున్నారని వారికి కూడా సంక్షేమ పథకాల అమలు చేయాలని డిమాండ్ చేశారు. మీరు వేసిన కమిటీ లో అపకాస్ కార్మికులను పర్మినెంట్ చెయ్యాలి. సుప్రీంకోర్టు మరియు హైకోర్టు తీర్పు ఇచ్చిందో శాశ్వతమైన పనిని చేపిచ్చుకుంటూ వారికి తక్కువ వేతనాలు ఇవ్వడం అంటే అది బానిసత్వం కిందికే వస్తుందని హైకోర్టు చెప్పి వారిని పర్మినెంట్ చేయాలని దాదాపు 6 నెలలు అవుతున్న ఈ ప్రభుత్వ పట్టించుకోకపోవడం చాలా దుర్మార్గమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఆప్కాస్ లో ఉన్న ఒక లక్ష 24 వేల మందిని రోడ్డుపైకి తెచ్చి సంక్షేమ పథకాలు మరియు పర్మెంటు కోసం నిరంతరం పోరాటం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా కడప కార్పొరేషన్ లో మలేరియా విభాగంలో పనిచేస్తున్న అడిషనల్ వర్కర్స్ అక్కడున్న శానిటరీ ఇన్స్పెక్టర్ చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. ఆయన అదే విధంగా చేస్తే సిఐటియూ గా పోరాటం చేయాల్సి వస్తుంది.కార్మికుల కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారి ప్రవర్తన బాగుండాలని తెలియజేస్తున్నాము. అక్కడ ఉండే వర్కర్లను మానసికంగా ఒత్తిడికి గురి చేస్తున్నరు అని కార్మికులు సీఐటీయూ ఆఫీసు వద్దకు వచ్చి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిఎఫ్ ఈఎస్ఐ సమస్యలు కూడా కడప కార్పొరేషన్ కో కోలలుగా ఉన్నాయని నేమ్ కరెక్షన్స్ చాలా ఉన్నాయని డేట్ అఫ్ బర్త్ కరెక్షన్స్ చాలా ఉన్నాయి అని అవన్నీ కమిషనర్ సార్ దృష్టికి తీసుకు వెళ్ళాము కానీ ఇంతవరకు దానిపై ఎటువంటి చర్యలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. అడిసినల్ కార్మికుల జీతాలు పెండింగ్లో ఉన్న వి త్వరగా ఇవ్వాలని వినాయక చవితి పండుగను దృష్టిలో ఉంచుకొని కార్మికులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కడప నగరపాలక సంస్థలో ఇంజనీర్ సెక్షన్ లో వాటర్ కార్మికులు చాలా కొరత ఉందని పారిశుద్ధ కార్మికులు ఏ విధంగా 400 చిల్లర అడిసినల్ వర్కర్స్ తీసుకున్నారు అదేవిధంగా ఇంజనీర్ సెక్షన్ కార్మికులు కూడా తీసుకోవాలని అడిషనల్ వర్కర్లుగా గతంలో 50 డిజిల్ ఉన్నప్పుడు అదే వక్కర్లు ఉన్నారు అదేవిధంగా ఇంజనీర్ సెక్షన్ల కార్మికుల్లో కూడా చాలామంది చనిపోవడం జరిగింది వారి స్థానంలో అడిషనల్ వర్కర్స్ తీసుకుంటే నీళ్లు తిప్పే వారు మరియు గుంతలు తీసే వారు లీకులు చేసే వారు కనీసం ఒక 30 మంది తీసుకోవాలని చాలా లెటర్స్ పెట్టిన కూడా కమిషనర్ సార్ స్పందన లేదు కావున కమిషనర్ సార్ త్వరగా అడిషనల్ వర్కర్స్ కు తీసుకోవాలని ఆయనను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జిల్లా కోశాధికారి ఎస్ గోపి. మున్సిపల్ రాష్ట్ర కమిటీ సభ్యులు మరియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం ఆనందరావు. మరియు పిఎన్ఎమ్ రాష్ట్ర కమిటీ సభ్యులు. సి పి రమణ పాల్గొన్నారు.

# కామ్రేడ్ సీతారాం ఏచూరి 2వ వర్ధంతి సంస్మరణ సభ జయప్రదం చేయండి

## కామనురు శ్రీనివాసులురెడ్డి

**కమలాపురం:** సిపిఐ(ఎం) మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు కామ్రేడ్ సీతారాం ఏచూరి ద్వితీయ వర్ధంతి సంస్మరణ సభకు సంబంధించిన ప్రచార గోడపత్రాలను (పోస్టర్లను) కమలాపురంలో స్థానిక క్రాస్ రోడ్స్ వద్ద శుక్రవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కామనూరు శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సీతారాం ఏచూరి విద్యార్థి నాయకుడిగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించి, ఎమర్జెన్సీ కాలంలో ధైర్యంగా పోరాడారని గుర్తుచేశారు. ఆ తర్వాత మార్క్సిస్టు సిద్ధాంతవేత్తగా, ఉత్తమ పార్లమెంటేరియన్గా రాణించి, దేశంలో వామపక్ష, ప్రజాస్వామ్య, లౌకిక విలువల పరిరక్షణకు, సామాజిక న్యాయం సాధనకు జీవితాంతం కృషి చేశారని కొనియాడారు.

**సంస్మరణ సభ వివరాలు:** తేదీ & సమయం: 12 సెప్టెంబర్ 2026 (శనివారం), ఉదయం 10:00 గంటలకు **వేదిక:** యుటీఎఫ్ (ఖుఖీ) ఉపాధ్యాయ భవన్, ఎస్.వి. డిగ్రీ కాలేజి దగ్గర, బాలాజీ నగర్, కడప. **ముఖ్య అంశం:** వర్తమాన ప్రపంచం – భారత రాజకీయాలు : కా॥ జి. చంద్రశేఖర్ ప్రధాన వక్త: కా॥ కందారపు మురళి (సిపిఎం సీనియర్ వక్తలు। ఎ. రామమోహన్, కా॥ వి. అన్వేష్, కా॥ బి. మనోహర్, కా॥ జి. శివకుమార్. ఈ సంస్మరణ సభకు ప్రజాస్వామ్యవాదులు, కార్మికులు, రైతులు, విద్యార్థులు, యువజనులు, మహిళలు మరియు మేధావులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపి(ఐ)ఎం కడప జిల్లా కమిటీ పిలుపునిచ్చింది ఈ కార్యక్రమంలో . మద్దెల రాజేష్ , శామీర్,రవి చౌడయ్య, సుబ్బరాయుడు , ముకియార్ , రఫీ డానియల్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో కరువు మండలాలు ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలి.

## నంద్యాల జిల్లా ను కరువు జిల్లాగా ప్రకటించి ప్రత్యేక కరువు ప్యాకేజీను విడుదల చేయాలి-

**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 11. (నంది పత్రిక )** :కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత తీవ్ర వర్షాభావ పరిస్థితులను జాతీయ విపత్తుగా ప్రకటించి రాష్ట్రానికి ప్రత్యేక కరువు సహాయ ప్యాకేజీని విడుదల చేయాలని, కరువు పరిశీలనకు వెంటనే కేంద్రం ప్రతినిధి బృందాన్ని పంపాలని. నంద్యాల జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి. గతంలో ప్రకటించిన కరువు మండలాలకు కేటాయించిన నిధులను వెంటనే విడుదల చేయాలని వర్షాభావ కారణంగా పంటలు సాగు చేయకపోయిన రైతాంగానికి జీవనోపాధి నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలని. వ్యవసాయ కూలీలకు 700 రూపాయలు వేతనం చెల్లించాలని చేతివృత్తుదారులకు సబ్సిడీ కూడిన రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంగం బికేఎంయు చేతివృత్తిదారుల సమాఖ్య ఆధ్వర్యంలో . కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి హరినాథ్ అధ్యక్షతన ధర్నా నిర్వహించి అనంతరం డిఆర్ఓ రాము నాయక్ కి డిమాండ్ తో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వైశాఖ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ చేతి వృత్తిదారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రామ్మోహన్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో తీవ్రమైన కరువు ప్రభావంతో రైతులు ఖరీఫ్ పై ఆశలు వదులుకుంటున్నారన్నారు. జాతీయ స్థాయిలో 14 శాతం లోటు, రాష్ట్రాల్లోను 16 వర్షపాతం నమోదు కాగా.ఏపీలో మాత్రం రికార్డు స్థాయిలో 54.73 శాతంగా నమోదైందన్నారు.దేశంలో మరే ఇతర రాష్ట్రాల్లోను లేనివిధంగా ఏపీలో 28 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైంది. రిజర్వాయర్లు అడుగంటడంతో రైతులు కోలుకునే పరిస్థితి కనిపించడం లేదన్నారు ఖరీఫ్ లో




77.50 లక్షల ఎకరాలకు గాను ఇప్పటివరకు 52.84 లక్షల ఎకరాల్లో వేశారన్నారు. వేసిన పంటలు కూడా ఎండిపోతున్నాయని రాష్ట్ర ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్లే రైతాంగం నష్టపోయారని ధ్వజమెత్తారు.కరువు మండలాల్లో రైతాంగం రుణమాఫీతో పాటు వ్యవసాయ కార్మికులు, చేతివృత్తిదారులు తీసుకున్న రుణాలు కూడా మాఫీ చేయాలని .కరువు ప్రభావిత గ్రామాల్లో పశువులకు ఉచితంగా పశుగ్రాసం,దానా మరియు తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు.గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలు నివారించేందుకు తక్షణమే ఉపాధి హామీ పనులను పెద్ద ఎత్తున ప్రారంభించి, ప్రతి కుటుంబానికి తగినంత పని కల్పించాలని, రోజువారి వేతనం రూ.700లు నిర్ణయించాలని కోరారు. చేతివృత్తిదారులు తీసుకున్న అన్ని రకాల రుణాలు రద్దుచేసి వారి జీవనోపాధిని పునర్దరించేందుకు సబ్సిడీతో కూడిన కొత్త రుణాలు అందించాలని కరువు ప్రభావిత మండలాల్లో విద్యార్థిని,విద్యార్థులకు అన్ని రకాల ఫీజులను మాఫీ చేయాలని,వారి చదవులు మధ్యలో ఆగిపోకుండా ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాల ని కరువు ప్రభావిత రైతులు,కౌలురైతుల వ్యవసాయ కార్మికులకు, చేతివృత్తిదారులకు నెలకు రూ.10వేలు చొప్పున కరువు పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ యువతకు స్థానికంగా ఉపాధి కల్పించేందుకు వ్యవసాయ అనుబంధ పరిశ్రమల ఆహారశుద్ధి పరిశ్రమలను, గ్రామీణ ఆధార చిన్న తరహా పరిశ్రమలను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు డి శ్రీనివాసులు. ఏ. ధనుంజయుడు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు జి లక్ష్మీదేవి పట్టణ కార్యదర్శి సుశీలమ్మ. పట్టణ నాయకురాలు సరోజమ్మ. ఇన్సాఫ్ పట్టణ నాయకులు ఎస్ కలాం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు. జి మధు. పాములేటి. ఆచారి. తదితరులు పాల్గొన్నారు.

# కడప నగరంలో ఘనంగా వైఎస్సార్సీ..



**నంది ప్రతినిధి, సెప్టెంబర్ 11 కడప జిల్లా.** కడప నియోజకవర్గ విస్తృత సమావేశం వైయస్సార్ కడప జిల్లా కడప నగరంలోని ఐఎంఏ హాల్లో మాజీ ముఖ్యమంత్రి జననేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కడప జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మరియు మాజీ డిప్యూటీ సీఎం కడప నియోజకవర్గం సమన్వయకర్త ఎస్ బి ఆంజద్ భాష అధ్యక్షతన నియోజకవర్గ విపృత సమావేశం అత్యంత నిర్వహించబడింది. ఈ సమావేశంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై, అక్రమలపై మరియు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమవ్వడంపై తీవ్ర స్థాయిలో చర్చించడం జరిగింది. కార్యకర్తలు, నాయకులపై బనాయిస్తున్న అక్రమ కేసులను దీటుగా ఎదుర్కొంటూ, రాబోయే రోజుల్లో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాలను మళ్లీ సగర్వంగా ఎగరవేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పి రవీంద్రనాథ్ రెడ్డి కడప జిల్లా అధ్యక్షులు, వైయస్ అవినాష్ రెడ్డి కడప ఎంపీ, కే సురేష్ బాబు రాష్ట్ర సీఈసీ మెంబర్, కడప అసెంబ్లీ పరిశీలకులు గురు మోహన్, ఎస్. బి. అంజద్ భాష సమన్వయకర్త, తెలుగు పులి వెంకటసుబ్బమ్మ కడప జిల్లా మహిళా అధ్యక్షురాలు, దీప్తి రెడ్డి కడప నగర అధ్యక్షురాలు, మరియు పలువురు జిల్లా, నగర అనుబంధ సంఘాల నాయకులు, నాయకురాళ్లు, కార్యకర్తల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన

## టిడిపి రాష్ట్ర యువ నాయకుడు ఎన్ఎండి ఫయాజ్





**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 11 ( నంది పత్రిక )** పేద ప్రజలు ఆపదలో ఉంటే 'నేనున్నాను' అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి మంచి మనసుకు నిదర్శనమని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ అన్నారు. మంత్రి ఫరూక్ గారి క్యాంపు కార్యాలయంలో (రాజ్ టాకీస్) నందు 39 మందికి 25 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ఎక్కువ ఆక్సిడెంట్స్ మరియు అనారోగ్య కారణాల వల్ల వచ్చే వారికి ఆరోగ్యం విషయంలో అజాగ్రత్త వహించకుండా జాగ్రత్తలు వహించాలని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలు ఏదైనా ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నా, లేదా ఆరోగ్య పరంగా ప్రాణాల మీదకు వచ్చినప్పుడు అత్యవసరంగా ఆపరేషన్లకు కావల్సిన డబ్బులు లేకపోవడం, ,వారి స్థోమతకు మించి ఖర్చు చేయాల్సి వచ్చినప్పుడు మంత్రి ఫరూక్ కి విన్నవించుకున్న సందర్భంలో వారి ఆవేదన విని, అప్పటికప్పుడు దగ్గరుండి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించారన్నారు. అలా పేదవారి ఆపరేషన్ల ఖర్చుకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 39 మంది బాధిత కుటుంబ సభ్యులకు వచ్చిన 25 లక్షల రూపాయలను చెక్కుల రూపంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ గారు క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇప్పటి వరకు 29 సార్లు 546 మందికి 4,05,21,234 రూపాయలు ఇచ్చినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్ , గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథ్ రెడ్డి, పిట్టల హనీఫ్ , ఉప్పరి సురేష్ కుమార్, మున్నా, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# సైనికుల్లా పోరాడదాం...

## స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ జెండా ఎగురేద్దాం...





**మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి**

**కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై రగిలిపోతున్న**

**మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి...**

**నంద్యాల... స్థానిక సమరానికి సిద్ధమైన వైసీపీ!**

**ఎన్నికల హామీలను గాలికొదిలేసి, రాష్ట్రాన్ని**

**కరువులోకి నెట్టడమే కూటమి ప్రభుత్వ**

**అసలు సిసలు పాలనా?**

**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 11 ( నంది పత్రిక )** నంద్యాల గడ్డపై మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి గర్జించిన తీరు చూస్తే ఇదే ప్రశ్న ప్రతి ఒక్కరి గుండెల్లో మెదులుతుంది. నంద్యాల చాబోలు రోడ్డులోని ఏఎస్ఆర్ ఫంక్షన్ హాల్ వేదికగా జరిగిన వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం కేవలం ఒక రాజకీయ సమావేశం కాదు... అధికార కూటమి ప్రభుత్వ మోసాలపై ఉవ్వెత్తున ఎగసిపడ్డ ఆగ్రహజ్వాల! కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, వైఎస్సార్సీపీ సీఈసీ సభ్యుడు పీపీ నాగిరెడ్డి, వైసీపీ డోన్ నియోజకవర్గ పరిశీలకుడు పీపీ మధుసూధన్ రెడ్డి హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి సమావేశంలో మాట్లాడుతూ.... అధికారంలోకి వచ్చి కోటలు కడతామన్నారు... నేడు ప్రజలను కన్నీళ్లలో ముంచేశారు! ఎన్నికల ముందు సూపర్ సిక్స్ అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన చంద్రబాబు అండ్ కో, నేడు అధికారంలోకి వచ్చాక ఆ పథకాలన్నింటినీ అటకెక్కించారు. రాష్ట్రంలో వర్షాలు కురక కరువు తాండవిస్తుంటే, కనీసం తాగు, సాగునీరు కూడా ఇవ్వలేని అసమర్థ స్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని విమర్శించారు. రైతన్నలు రోడ్డెక్కి పోరాటం చేస్తే తప్ప నీళ్లు విడుదల చేయని ఈ ప్రభుత్వ నిర్లక్ష్యం రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. అభివృద్ధిని గాలికొదిలేసి, కేవలం సంపద సృష్టించే పేరుతో ప్రజలను దోచుకోవడమే నేటి పాలకుల ఏకైక అజెండాగా మారిందని ఆరోపించారు. డిఎస్సీలో స్పోర్ట్స్ కోటా నియామకాల మోసాలపై ప్రశ్నిస్తే నోరు మెదపని ఈ ప్రభుత్వానికి ప్రజలే త్వరలో తగిన బుద్ధి చెబుతారన్నారు.

**కార్యకర్తలే పార్టీకి ఊపిరి... భయపడే ప్రసక్తే లేదు!**

శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు కార్యకర్తలే పార్టీకి బలమని, కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం దక్కుతుందని భరోసానిచ్చారు. పోలీసుల పేరుతో,

అధికారుల పేరుతో వైసీపీ శ్రేణులను భయపెట్టా లని చూస్తే ఊరుకునేది లేదు. ఓవరాక్షన్ చేస్తున్న ప్రతి ఒక్కరి పేర్లు రాసి పెట్టుకోండి... భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

**సైనికుల్లా కదిలిపోదాం... స్థానిక సంస్థల పీఠం కైవసం చేసుకుందాం!**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా, ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా రణరంగంలోకి దూకాలని, ఇంటింటికీ, ప్రతి గడపకు వెళ్లి కూటమి ప్రభుత్వ మోసాలను, వైఫల్యాలను ఎండగట్టాలని ఆదేశించారు. నంద్యాల గడ్డపై వైఎస్సార్‌సీపీ జెండాను రెపరెపలాడించే వరకు నిద్రపోయేది లేదని. విజయం మనదే... సమర శంఖం పూరించండని వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు! .

వైసిపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సాయి నాథ్ రెడ్డి,పిపి మధుసూదన్ రెడ్డి శ్రీశైలం నియోజకవర్గం పరిశీల కుడు, నంద్యాల నియోజకవర్గ పరిశీలకుడు సూర్యనారా యణ రెడ్డి, రాష్ట్ర రైతు విభాగం సెక్రెటరీ రత్నబాబు చౌదరి, రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రెటరీ శశికళ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు పురుషోత్తం రెడ్డి విజయ శేఖర్ రెడ్డి, మహే శ్వర రెడ్డి, నంద్యాల, గోస్పాడు ఎంపీపీలు శెట్టి ప్రభాకర్, ఆర్థర్ సైమన్, వైసీపీ ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, నంది రైతు సమైక్య అధ్యక్షుడు రామ సుబ్బారెడ్డి, , జిల్లా వైసీపీ మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, జిల్లా క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు కారు రవికుమార్, జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి అనిల్ అమృతరాజ్, వైసీపీ జిల్లా మున్సి పల్ వింగ్ అధ్యక్షుడు టైలర్ శివ, జిల్లా వైసీపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు టి.వి రమణ, వైసీపీ రాష్ట్ర ర్ సెల్ జనరల్ సెక్రటరీ శంకర్ నాయక్, వైసిపి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి ఆంజనేయులు, వైసీపీ మండల అధ్యక్షులు బస వేశ్వర రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకుడు ప్రహల్లాద రెడ్డి, వైసీపీ జిల్లా సెక్రటరీ దేవానగర్ బాషా, మాజీ కౌన్సిలర్ లు, సర్పంచ్ లు, ఎంపిటిసి లు, వార్డు ఇంచార్జ్ లు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడివేములలో ఘనంగా జరిగిన జన విజ్ఞాన వేదిక 'చెకుముకి' సైన్స్ సంబరాలు



**నంది పత్రిక గడివేముల** : గడివేముల మండలంలో జన విజ్ఞాన వేదిక ( జెవివి) ఆధ్వర్యంలో గడివేముల మండల స్థాయి 'చెకుముకి' సైన్స్ సంబరాలు–2026 పోటీలను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ మండల స్థాయి పోటీల్లో గడివేముల మండల పరిధిలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగానికి చెందిన 9 పాఠశాలల నుంచి 50 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనా దృక్పథాన్ని, విజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఈ పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని నాయకులు తెలిపారు.

**విజేతల వివరాలు:**ఈ చెకుముకి సైన్స్ మండల స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాలలు:

మొదటి స్థానం: ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు, గడివేముల

రెండవ స్థానం: సెయింట్ పాల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు, గడివేముల

మండల స్థాయిలో మొదటి, రెండవ స్థానాల్లో నిలిచిన ఈ రెండు పాఠశాలల విద్యార్థులు త్వరలో జరగబోయే జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ పోటీలలో గడివేముల మండలం తరపున ప్రాతినిధ్యం వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

**హాజరైన ముఖ్య అతిథులు & నాయకులు:**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖాధికారులు ( ఎంఈఓ -1) సుబ్బారామిరెడ్డి ( ఎంఈఓ -2) రాజేంద్ర ప్రసాద్ మరియు గడివేముల హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు గారు హాజరై విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు టీ. చిన్నయ్య, రామ పుల్లా రెడ్డి, అనిల్ కుమార్, అబ్దుల్ రావుఫ్, అలాగే మండలంలోని పాఠశాల ఉపాధ్యాయులు భుజంగరావు, మహమ్మద్ హుస్సేన్ భాష, రాంబాబు, హుస్సేన్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ పనులు త్వరగా పూర్తి చేయాలి.

**స్మార్ట్ సిటీ ఎం.డి., నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. జయకృష్ణ.**



**తిరుపతి బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 11 నంది పత్రిక** స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా మంజూరైన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐ.సి.సి.సి) పనుల పురోగతిపై నగరపాలక సంస్థ కార్యాలయంలో స్మార్ట్ సిటీ అధికారులు, కెల్ట్రాన్, ఎన్.ఈ.సి.,సంస్థ ప్రతినిధులతో శుక్రవారం నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఐ ట్రిపుల్ సి ద్వారా జరుగుతున్న పనులను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఎన్.ఈ.సి సంస్థ ప్రతినిధులు వివరించారు. స్మార్ట్ సిటీ నిధులతో నగరంలోని 20కూడళ్లు, 111 ప్రదేశాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కెమెరాలను ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేస్తారని తెలిపారు. సిసి టివి సర్వైవ్ లెన్స్ ద్వారా నగరంలోని 111 ప్రాంతాల్లో సిసి టివి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. వీటి ద్వారా కాలువల్లో, రోడ్లపైన చెత్త వేసేవారిని, భవన నిర్మాణ వ్యర్థాలను వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. నగరంలోని 20 కూడళ్ళ వద్ద ఏర్పాటు ా (అడాప్టివ్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్) చేస్తున్నారని, వీటి ద్వారా వాహనాల సమయానికి అనుగుణంగా సిగ్నల్ మారడంతో కూడళ్ళ వద్ద ట్రాఫిక్ తగ్గుతుందని తెలిపారు. అత్యవసర వాహనాలు అంబులెన్సు వంటివి త్వరగా వెళ్లేలా సమన్వయం చేసి, ప్రమాదాలను తగ్గించే వీలుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ జి. ఎం. చంద్రమౌళి, ఈ.ఈ.రవి, ఎన్.ఈ.సి. మరియు కెల్ట్రాన్ సంస్థ ప్రతినిధులు ననమినాజ్ మినే, అనురాగ్ సక్సేనా, సతీష్ కుమార్ , రితీష్ రాజన్, మమత, తదితురులు పాల్గొన్నారు.



# రైతులు చేతివృత్తిదారులను ఆదుకోవాలి

**- సీపీఐ మండల కార్యదర్శి కేతం వెంకటశివుడు యాదవ్**



**కొత్తపల్లి - నంది పత్రిక:** మండలంలో నెలకొన్న తీవ్ర అనావృష్టి వల్ల ఏర్పడిన వర్షాభావ పరిస్థితులను పరిగణలోకి తీసుకొని తక్షణమే మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు, చేతివృత్తిదారులను ఆదుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి కేతం వెంకటశివుడు యాదవ్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి భీమలింగం, రైతు సంఘం నాయకులు బాలకృష్ణ. లింగమయ్యలు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు తహసీల్దార్ ఉమారాణికి వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత తీవ్ర వర్షా బావ పరిస్థితులను జాతీయ విపత్తుగా ప్రకటించి రాష్ట్రానికి ప్రత్యేక కరువు సహాయ ప్యాకేజీని విడుదల చేయాలని కరువు మండలాలుగా ప్రకటించి న ప్రాంతాలలో పంటలు సాగు చేసి నష్టపోయిన రైతులందరికీ ఇన్పుట్ సబ్సిడీ కింద ఎకరానికి రూ. 50వేలతో పాటు పంటల బీమా పరిహారాన్ని తక్షణమే చెల్లించాలడిమాండ్ చేశారు. అదేవిధంగా మండలాన్ని కరువు మండలంటా ప్రకటికటించి రైతులు, కౌలురైతులు, వ్యసాయకూలీలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంట రుణాలను పూర్తిగా మాఫీ చేయాలన్నారు. గ్రామీణ యువతకు స్థానికంగానే ఉపాధి కల్పించేందుకు వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను, ఆహార శుద్ధి పరిశ్రమలను, గ్రామీణ ఆధారిత చిన్న తరహా పరిశ్రమలను వెంటనే ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు రమణయ్య, కృష్ణారెడ్డి, మహేష్, నాగిరెడ్డి, గోవిందు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కు సన్మానము




**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 11. (నంది పత్రిక ):**రాయమాల్పురం ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్ నాయక్ కు ఇటీవల ప్రభుత్వం జిల్లా ఉత్తమ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గా అవార్డ్ వచ్చిన సందర్భంగా పాఠశాల స్టాఫ్, గ్రామస్తులు, తల్లిదండ్రులు, పోలూరు క్లస్టర్ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. పోలూరు క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ లక్ష్మణ్ నాయక్ గతంలో పనిచేసిన పాఠశాలల్లో మంచి ప్రధానోపాధ్యాయులుగా పేరుందని రాయమాల్పురం పాఠశాలను సంవత్సర కాలానికే దాదాపు 15 లక్షలు వివిధ గ్రాంట్లు& దాతల ద్వారా పాఠశాల రూపురేఖలు మార్చారని ముఖ్యంగా పాఠశాల పేరెంట్స్ తో మంచి అవినాభావ సంబంధాలు కలిగి ఉంటారని పాఠశాల ప్రచార పత్రిక ముద్రించి ఉపాధ్యాయులు అందరూ డోర్ టు డోర్ తిరిగి ఆంగ్ల మీడియం తరగతికి ఒక ఉపాధ్యాయుడు విషయాన్ని గ్రామంలోని తీసుకెళ్ళి ఈ సంవత్సరం 31 మంది విద్యార్థులను ఈ పాఠశాలలో ఎక్కువగా నమోదు చేశారని, రాష్ట్ర అవార్డ్ కూడా సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం జిల్లా ఉత్తమ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గా అవార్డు కు ఖచ్చితంగా అర్హులనీ తెలిపారు..సన్మాన కార్యక్రమము లో పాఠశాల ఉపాధ్యాయులు ఓబయ్య, అనంత లక్ష్మీ, సుజాత,సత్యవతమ్మ మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వర్ణశ్రీ, పోలూరు సముదాయ ఉపాధ్యాయులు వెంకటరమణ, శ్రీనివాసరెడ్డి, మహీంద్రా రెడ్డి,రమణ యాదవ్, వెంకటేశ్వర్లు పాఠశాల తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తితో పాటు.. భాద్యతనూ స్వీకరించాలి..!!

**మట్టి గణపతితో పర్యావరణ పరిరక్షణకు శ్రీకారం**

**పీఓపీ, ప్లాస్టిక్, థర్మోకోల్‌కు దూరంగా ఉండాలి.. సహజ పదార్థాలతోనే అలంకరణ**

**నిర్దేశిత ప్రాంతాల్లోనే నిమజ్జనాలు చేయాలని సూచన**

**నీటి వనరుల పరిరక్షణపై కాలుష్య నియంత్రణ మండలి అవగాహన**




**కడప బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 11 నంది పత్రిక:** భక్తిశ్రద్ధలతో వినాయక చవితిని జరుపుకోవడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యతను ప్రతి ఒక్కరూ స్వీకరించాలని ఏపీ కాలుష్య నియంత్రణ మండలి ఇంజనీరింగ్ అధికారులు కడప ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. వినాయక విగ్రహాల తయారీ, అలంకరణ, నిమజ్జనం విషయంలో కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి జారీ చేసిన మార్గదర్శకాలను పాటిస్తూ పర్యావరణహిత పండుగను నిర్వహించాలని సూచించింది. విగ్రహాల తయారీలో సహజంగా కరిగిపోయే, పర్యావరణహిత పదార్థాలను వినియోగించాలని, ముఖ్యంగా సంప్రదాయ మట్టి విగ్రహాలకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులు సూచించారు. పీఓపీతో పాటు ప్లాస్టిక్, థర్మోకోల్ వంటి పదార్థాలతో తయారుచేసిన విగ్రహాలను వినియోగించకుండా ప్రజలు సహకరించాలని కోరారు. విగ్రహాలకు రంగులు వేసే సందర్భంలో కూడా నీటిలో కరిగే, విషరహిత సహజ రంగులనే ఉపయోగించాలని సూచిస్తున్నారు. విగ్రహ నిమజ్జనం సమయంలో సహజ నీటి వనరులు కలుషితం కాకుండా స్థానిక సంస్థలు ఏర్పాటు చేసే నిర్దేశిత ప్రాంతాలు లేదా తాత్కాలిక కృత్రిమ నిమజ్జన కొలనులను మాత్రమే వినియోగించాలని అధికారులు సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో వ్యర్థాల సేకరణ, వేరు చేయడం, సురక్షితంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అలాగే పూలు, వస్త్రాలు, అలంకరణ సామగ్రి, ప్లాస్టిక్ తదితర పూజా సామగ్రిని విగ్రహంతో పాటు నీటిలో వేయకుండా ముందుగానే తొలగించాలని సూచించారు. కరిగిపోయే వ్యర్థాలను ప్రత్యేకంగా సేకరించి కంపోస్టింగ్ లేదా పునర్వినియోగానికి, కరగని వ్యర్థాలను నిబంధనల ప్రకారం నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. చిన్న మట్టి విగ్రహాలను పూజించే కుటుంబాలు ఇంటి వద్దే నీటితో నింపిన బకెట్ లేదా తగిన పాత్రలో నిమజ్జనం చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. విగ్రహం పూర్తిగా కరిగిన తర్వాత ఆ నీటిని తోటలకు వినియోగించుకోవడంతో పాటు మిగిలిన మట్టిని ఎండబెట్టి మొక్కలు, తోటల్లో తిరిగి ఉపయోగించుకోవచ్చని సూచించారు.

**భక్తితో పాటు... భాద్యతనూ స్వీకరించాలి..!**

వినాయక చవితి సందర్భంగా భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణను కూడా మన బాధ్యతగా భావించాలి. మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించి, పీఓపీ, ప్లాస్టిక్, థర్మోకోల్ వంటి పర్యావరణానికి హాని కలిగించే పదార్థాలకు దూరంగా ఉండాలి. మండపాల అలంకరణలో సహజ పదార్థాలను వినియోగించాలి. విగ్రహాల నిమజ్జనాన్ని నదులు, చెరువులు, కుంటల్లో నేరుగా చేయకుండా నిర్దేశిత నిమజ్జన ప్రాంతాల్లోనే నిర్వహించాలి. పూజా సామగ్రిని కూడా విగ్రహంతో పాటు నీటిలో వేయకుండా ముందుగానే వేరు చేసి తగిన విధంగా నిర్వహించాలి. చిన్న మట్టి విగ్రహాలను ఇళ్ల వద్దే పాత్రల్లో నిమజ్జనం చేసుకుని, ఆ మట్టిని మొక్కలు, తోటలకు వినియోగించుకోవచ్చు. ప్రతి ఒక్కరి చిన్నపాటి జాగ్రత్తే మన నీటి వనరులను, పర్యావరణాన్ని కాపాడుతుంది".సుధా కురబ, ఈఈ.,కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం, కడప. వినాయక చవితి సందర్భంగా విగ్రహ తయారీదారులు, వ్యాపారులు, పూజా నిర్వాహక కమిటీలు, భక్తులు పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా భావించాలని కాలుష్య నియంత్రణ మండలి కోరింది. మట్టి వినాయకుడిని పూజిస్తూ.. ప్లాస్టిక్‌కు దూరంగా ఉంటూ.. సహజ రంగులను వినియోగిస్తూ.. నిర్దేశిత ప్రాంతాల్లోనే నిమజ్జనం నిర్వహించడం ద్వారా పర్యావరణహిత వినాయక చవితిని జరుపుకుందాం అని పిలుపునిచ్చింది.

## మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం:-డివైఎఫ్ఐ



**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 11. (నంది పత్రిక ):** ఈనెల 14వ తేదీన వినాయకుని పండగ సందర్భంగా డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం మన పిల్లల ఆరోగ్యాన్ని రక్షించుకుందాం అనే అంశంతో పట్టణంలో ఉన్న స్టార్ చిల్డ్రన్స్ హాస్పిటల్ లో డాక్టర్ కార్తికేయన్ చేతులమీదుగా పోస్టర్ విడుదల చేయడం జరిగిందని డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి శివ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ జరుపుకునే వినాయకుని పండుగ అందరూ సంతోషంగా ఆహ్లాదకరంగా ఊరు వాడ అందరూ జరుపుకోవాలని అదే విధంగానే ముఖ్యంగా మట్టి వినాయకుని పూజించాలని పర్యావరణాన్ని కాపాడుకోవాలని ఆ బాధ్యత మన ప్రజల అందరి పైన ఉందని పెద్ద పెద్దగా తయారు చేసే విగ్రహాలు కెమికల్స్ కలిపి చేస్తారు వాటి వలన ప్రజల ఆరోగ్యాలు దెబ్బతినే అవకాశం ఉందని అందుకే భక్తిశ్రద్ధలతో మట్టి వినాయకుడిని పూజిద్దాం డాక్టర్ కార్తికేయన్ అన్నారు. అదేవిధంగా డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి శివ మాట్లాడుతూ 14వ తేదీ జరిగే వినాయకుని పండుగ ప్రజలందరూ యువతీ యువకులు సంతోషంగా జరుపుకోవాలని పండుగ జరిగే ఐదు రోజులు అన్ని వార్డులలో ఉత్సాహంగా సేవా కార్యక్రమాలు ఆటల పోటీలతో నంద్యాల పట్టణంలో జరగాలని అలాగే పట్టణ ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా ఉండాలని ముఖ్యంగా నంద్యాల పట్టణ ప్రజాప్రతినిధులు అధికారులు ఈ ఐదు రోజులు జరిగే పండుగలో ప్రజానీకానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అదేవిధంగానే వినాయకుని నిమజ్జనానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని నిమజ్జనం రోజు నిమజ్జనానికి వచ్చే ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని నిమజ్జనం రోజు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని నంద్యాల ప్రజా ప్రతినిధులను అధికారులను కోరుతున్నామని డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి శివ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ సహాయ కార్యదర్శి సాయి నాయకులు తేజ, హరీష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ బాలికల భద్రత, ఆరోగ్యంపై ప్రత్యేకదృష్టి..!





**రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు కె.జి. వెంకట పద్మలత**

**విద్యార్థినుల భద్రత, ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**ప్రతి ఉపాధ్యాయురాలూ విద్యార్థుల గ్రూపును దత్తత తీసుకుని మార్గదర్శనం చేయాలి**

**సమస్యలు ఎదురైతే '1098' టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలి**

**కడప బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 11 నంది పత్రిక** కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో విద్యార్థినుల భద్రత, ఆరోగ్య సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు శ్రీమతి కె.జి. వెంకట పద్మలత సూచించారు. మైదుకూరు పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని శుక్రవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణ, వంటగది, భోజనశాల, వసతి గదులు, మరుగుదొడ్లు, స్నానపు గదులను పరిశీలించి విద్యార్థినులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా.. పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యమైన తాగునీరు, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సిబ్బందిని ఆదేశించారు. పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమైన పద్మలత మాట్లాడుతూ... విద్యార్థినులను చిన్న చిన్న బృందాలుగా విభజించి ప్రతి ఉపాధ్యాయురాలు ఒక బృందానికి బాధ్యత వహించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థినులను గుర్తించి వ్యక్తిగత శ్రద్ధతో బోధించాలని, ప్రతి విద్యార్థిని పాఠ్యపుస్తకాలను స్పష్టంగా, సంపూర్ణంగా చదివేలా ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. బాలికల ఆసక్తులకు అనుగుణంగా ప్రస్తుత నైపుణ్యాభివృద్ధి శిక్షణలతో పాటు మరిన్ని ఆధునిక నైపుణ్యాలను అందించాలని సూచించారు. ప్రతి ఉపాధ్యాయురాలు కొంతమంది విద్యార్థినులతో కూడిన ఒక బృందాన్ని దత్తత తీసుకుని, వారి చదువు, వ్యక్తిగత సమస్యలు, నైపుణ్యాభివృద్ధిపై నిరంతరం మార్గదర్శనం చేయాలని ఆదేశించారు. విద్యార్థినులతో నేరుగా మాట్లాడిన ఆమె వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని ఫిర్యాదుల పెట్టె, సూచనల పెట్టె నిర్వహణను పరిశీలించారు. పాఠశాలలో లేదా వసతి గృహంలో రక్షణకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదురైతే భయపడకుండా వెంటనే 1098 చైల్డ్‌లైన్ టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి సహాయం పొందాలని బాలికలకు సూచించారు. బాల్య వివాహాలు, వేధింపులు, ఇతర బాలల హక్కుల ఉల్లంఘనలపై అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలతో సమావేశమైన పద్మలత, యుక్తవయస్సు గర్భధారణల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో బాల్య వివాహాల నిరోధానికి అప్రమత్తంగా పనిచేస్తూ, కౌమార దశ బాలికలకు ఆరోగ్యం, పోషకాహారం, రక్తహీనత నివారణ, బాలల హక్కులపై నిరంతరం అవగాహన కల్పించాలని చెప్పారు. బాలికల సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి అవసరమైన సహాయం, కౌన్సెలింగ్ అందేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ మరియు సాధికారిత అధికారి పి. రమాదేవి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి బి.ఆర్. సుభాష్ యాదవ్, సమగ్ర శిక్ష డీఐఈ కోఆర్డినేటర్ కె. వెంకట సుబ్బయ్య, సీడీపీవోలు, సంబంధిత శాఖల అధికారులు, కేజీబీవీ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ పర్యవేక్షకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## దివ్యాంగులకు ప్రత్యేక కౌంటర్లు మౌలిక సదుపాయాలు కల్పించి, గడువు పెంచాలి



**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 11. (నంది పత్రిక ):** గత నాలుగు సంవత్సరాల నుండి కొత్త పింఛన్లు ఇవ్వకపోవడంతో కూటమి ప్రభుత్వము ఈనెల 7వ తేదీ నుండి 16వ తేదీ వరకు గడువు పెడితే అందులో 3 రోజులు రెండవ శనివారము ఆదివారము సోమవారము వినాయక చవితి సెలవు దినాలు ఉన్నాయని, నిబంధనల ప్రకారము అవసరమైన ధ్రువపత్రాలను సమకూర్చుకోవడంలో దివ్యాంగుల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పెన్షన్ల దారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గడువును ఈ నెల 30 వ తారీకు వరకు పెంచాలని డిసేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి. మస్తాన్ వలి కూటమి ప్రభుత్వాన్ని కోరారు. అలాగే నంద్యాల పట్టణంలో కొన్నిచోట్ల సచివాలయాలు మొదటి అంతస్తుల పైన ఉండడం వలన దివ్యాంగులు పెన్షన్లు అప్లై చేసుకొనడంలో చాలా ఇబ్బందులు పడుతున్నారు.. సచివాలయాలలో అన్ని కేటగిరికి సంబంధించిన పెన్షన్ దారులు అప్లై చేసుకొనుటకు వస్తుండడంతో అర్హులైన దివ్యాంగులు పెన్షన్ అప్లై చేసుకోవడంలో చాలా ఇబ్బంది పడుతున్నారు. 2016 దివ్యాంగుల హక్కుల చట్టం ప్రకారం దివ్యాంగులకు గ్రౌండ్ ఫ్లోర్ లోనే సరైన వసతులను కల్పించి, ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి, క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి వారికి న్యాయం చేయాలి. అలాగే కొన్ని సదరం సర్టిఫికెట్లలో దివ్యాంగుల పేర్లు తప్పులు గా ఉండడం వలన, వారి కుటుంబ సభ్యులలో ఇల్లు పొలము కారు వంటివి ఉండడం వలన మిస్ మ్యాచింగ్, సర్వర్ లు పని చేయక ఆన్లైన్ సేవలు ముందుకు వెళ్లడం లేనందున గడువును పెంచాలని డిపి మస్తాన్ వలి డిమాండ్ చేశారు.. ఈ విషయం పైన నంద్యాల కలెక్టరేట్లో ఉన్న డిఆర్ఓ ఆఫీసు ముందర నిరసన తెలియజేసి అనంతరం డిఆర్ఓ రాము నాయక్ కి మెమరాండం అందించడం జరిగినది. స్పందించిన డిఆర్ఓ రాము నాయక్ ప్రభుత్వ దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, సహాయ కార్యదర్శి ఎల్లయ్య, ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జహీరుద్దీన్ ,సభ్యులు నబి రసూల్, వినోద్, రామ పుల్లయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల దరఖాస్తుల గడువు పెంచాలి...

**సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి**

**కర్నూల్ సిటీ నంది పత్రిక** అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ మంజూరు చేయాలి సామాజిక భద్రతా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే గడువును రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల ఆఖరి వరకు పొడిగించాలని శుక్రవారం ఉదయం 11 గంటలకు కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చల్లా ఓబులేష్ కి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నగర సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అర్హులైన వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, కళాకారులు, మత్స్యకారులు, చేనేత కార్మికులు,డప్పు కళాకారులూ చర్మకారుల మరియు ఇతర పేద, బలహీన వర్గాల ప్రజలు దరఖాస్తు చేసుకునేలా ప్రభుత్వం విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని కోరింది. పెన్షన్ల దరఖాస్తు ప్రక్రియకు ప్రభుత్వం విధించిన గడువు తక్కువగా ఉండటంతో అనేక మంది అర్హులు దరఖాస్తు చేసుకోలేక పోతారని సిపిఐ నగర నాయకత్వం పేర్కొంది. వివిధ ప్రాంతాలలో అర్హులకు పెన్షన్కు మంజూరు అయ్యే అర్హత పత్రాలు సరిగా లేకపోవడంతో అవగాహన లేకపోవడం, వాటిని సరిచేసుకోవడంలో కొంత టైం పడుతుందని అందులో శనివారం ఆదివారం సోమవారం మూడు రోజులపాటు సెలవులు రావడంతో సాంకేతిక సమస్యలు, ధ్రువపత్రాల సేకరణలో జాప్యం, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితుల కారణంగా పలువురు అర్హులు దరఖాస్తు చేసుకోలేకపోతున్నారని కమిషనర్ కి తెలిపారు అందువల్ల దరఖాస్తుల స్వీకరణ గడువునుఈ నెల ఆఖరి వరకు పొడిగించాలని, ప్రతి వార్డు సచివాలయంలో అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించాలని సిపిఐగా విజ్ఞప్తి చేస్తున్నాము అలాగే దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి అర్హతను పారదర్శకంగా పరిశీలించి, అర్హులైన వారికి ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా పెన్షన్ మంజూరు చేయాలని సిపిఐ గా స్పష్టం చేసింది. తిరస్కరించిన దరఖాస్తులకు కారణాలను లిఖితపూర్వకంగా తెలియజేసి, అప్పీల్ చేసుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు పెన్షన్ అనేది దానం కాదని, పేదలు మరియు బలహీన వర్గాలకు ప్రభుత్వం కల్పించాల్సిన సామాజిక భద్రత అని సిపిఐ పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దరఖాస్తుల గడువు పొడిగించే విధంగా తమరు బాధ్యత తీసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది ఈ కార్యక్రమం లో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు వి నాగరాజు గిడ్డమ్మ ఎం.బిసన్న ఏం నల్లన్న భద్ర కుమార్ అన్వర్ భాష

సి.కుమార్ ఏ ఈశ్వర్ కోటమ్మ తదితరులు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ను కలిసిన వారిలో వున్నారు.



## రోడ్డు ప్రమాదాల నివారణకు 'స్టాప్ - వాష్ అండ్ గో' కార్యక్రమం.

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు కర్నూలు పోలీసులు వాహనాల డ్రైవర్లకు "స్టాప్ - వాష్ అండ్ గో" కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు, డ్రైవర్‌ల లైసెన్సుల వంటి భద్రతా ప్రమాణాలను పరిశీలిస్తున్నారు.జిల్లా లో ఆదోని, పత్తికోండ, ఎమ్మిగనూరు, కర్నూలు సబ్ డివిజన్ లలోని నేషనల్ హైవేల లో లారీలు, ప్రవేట్ ట్రావెలింగ్ బస్సులు, ఆర్టీసి బస్సులు , కార్లు, మినీ వ్యాన్లు, లగేజీ బొలేరో వాహనాలను పోలీసులు ఆపి ఆ డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి పంపిస్తున్నారు. వాహనాలను అతి వేగంతో నడపకూడదని, రాంగ్ రూట్ లో వెళ్ళకూడదని, పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించుకోకూడదనిన పోలీసు అధికారులు ఆయా వాహనాల డ్రైవర్లకు తెలియజేస్తున్నారు.



# ప్రజలు పరిశీలించుకునేందుకు అందుబాటులో ఓటర్ల జాబితా.



**రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 11 (నంది పత్రిక):** ప్రజలు పరిశీలించుకునేందుకు ఓటర్ల జాబితా అందుబాటులో ఉంచామని ఎంపిడిఓ భాగ్యలక్ష్మి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద రుద్రవరం మండలం ఎంపీటీసీ ఫోటో ఎలక్ట్రికల్ రోల్స్ ఓటర్ల జాబితా శుక్రవారం ప్రచురించామని ఎంపీడీవో తెలిపారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎంపిటిసి ఫోటో ఎలక్ట్రికల్ రోల్స్ ఓటర్ల జాబితాను మండల పరిషత్ కార్యాలయం నందు అందుబాటులో ఉంచామని మండలంలోని ప్రజలు ఈ ఓటర్ జాబితాను పరిశీలించుకోవలసిందిగా ఎంపీడీవో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో బాలాంజనేయులు, ఏవో సుబ్రహ్మణ్యం, నరేష్ పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి

## కుల, మతాలకు అతీతంగా సోదరభావంతో వేడుకలు జరుపుకోవాలి: డీఎస్పీ రామాంజి నాయక్



**వెలుగోడు, సెప్టెంబర్ 11 (నంది పత్రిక):**వెలుగోడు మండలంలో గణేష్ ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా శాంతియుత వాతావరణంలో, కులమతాలకు అతీతంగా సోదరభావంతో నిర్వహించుకోవాలని ఆత్మకూరు డీఎస్పీ రామాంజి నాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం వెలుగోడు పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ సురేష్ కుమార్ రెడ్డి, ఎస్సై బి. సురేష్ ఆధ్వర్యంలో హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మత పెద్దలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో శాంతి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ రామాంజి నాయక్ మాట్లాడుతూ.. గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో పోలీస్ శాఖ అనుమతి పొందిన తర్వాతే మండపాలను ఏర్పాటు చేయాలని సూచించారు. “హిందూ, ముస్లిం, క్రిస్టియన్‌భాయ్ భాయ్” అనే సోదరభావంతో అన్ని వర్గాల ప్రజల సహకారంతో గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కోరారు.సీరియల్ నంబర్ ప్రకారమే నిమజ్జనం గణేష్ విగ్రహాలకు సీరియల్ నంబర్లు కేటాయించుకోవాలని, నిమజ్జనం పూర్తయ్యే వరకు అదే క్రమంలో ఊరేగింపులు కొనసాగించాలని డీఎస్పీ సూచించారు. పోలీస్ శాఖ సూచించిన ఊరేగింపు మార్గాలు, సమయాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.

**భద్రతా చర్యలు తప్పనిసరి** మండపాల వద్ద విద్యుత్ షార్ట్‌సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూ లైన్లు ఏర్పాటు చేసి, తగినంత మంది వాలంటీర్లను నియమించాలని తెలిపారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వాలంటీర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.మండపాల వద్ద అశ్లీల నృత్యాలు, మద్యం సేవించడం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం కల్పించరాదని హెచ్చరించారు. ఊరేగింపు వాహనాలపై పరిమితికి మించి వ్యక్తులను ఎక్కించుకోవద్దని సూచించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించినా, పోలీసుల నిబంధనలు ఉల్లంఘించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ రామాంజి నాయక్ హెచ్చరించారు. ఈ సమావేశంలో మత పెద్దలు లాలం సుధాకర్, లాలం రామకృష్ణ, భాస్కర్ రెడ్డి,రాఘవరెడ్డి, అమీర్ హంజా, హిదాయత్ ఖాన్, ఖలీల్ ఖాన్,పీటర్ తదితరులు పాల్గొన్నారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, అన్ని వర్గాల సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తామని వారు తెలిపారు.



# వృద్ధాశ్రమం నందు అన్న ప్రసాద వితరణ అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో



**కడప నంది పత్రిక ప్రతినిధి సెప్టెంబర్ 11** మైదుకూరు మండలం వరదాయ పల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు చిన్ రెడ్డి రామసుబ్బమ్మ గారి 2వ వర్ధంతి పురస్కరించుకొని వీరి కుమారులు, కోడళ్ళు చిన్ రెడ్డి సుబ్బారెడ్డి& సరస్వతి మరియు చిన్ రెడ్డి లక్ష్మినారాయణ రెడ్డి& అనూష గార్ల ఆర్థిక సహాయంతో. ఖాజీపేట మండలం భూమాయపల్లి గ్రామం వద్ద గల అమ్మ శరణాలయం వృద్ధాశ్రమం నందు వృద్ధులకు అన్నప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా దాత చిన్ రెడ్డి లక్ష్మినారాయణ రెడ్డి మాట్లాడుతూ అన్ని దానాల కెల్ల అన్నదానం గొప్పదని, తన తల్లి వర్ధంతి సందర్భంగా ఆశ్రమంలో నీకు వృద్ధులకు ఆకలి తీర్చడం తనకు ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాగ్దాడం శివశంకర్ ఆశ్రమ నిర్వాహకులు మల్లారెడ్డి, మరియు వీరి మనవళు ,, మనవరాలు పాల్గొన్నారు

# మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్



**కడప నంది పత్రిక ప్రతినిధి సెప్టెంబర్ 11**కడప జిల్లా ఖాజీపేట మండలంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ విజయవంతంగా నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 12 టీంలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఎంఈఓ స్వర్ణలత మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించుకోవడంతో పాటు, ఇలాంటి టాలెంట్ టెస్టుల్లో పాల్గొని మండలానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించారు. ప్రైవేట్ పాఠశాలల విభాగంలో సాయి తేజ హైస్కూల్ ప్రథమ, రెయిన్బో ఇంగ్లీష్ మీడియం స్కూల్ ద్వితీయ, గౌతమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ తృతీయ బహుమతులు సాధించాయి. కార్యక్రమంలో గర్ల్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్ సుజాత, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు తమ నైపుణ్య అభివృద్ధి తో ముందుకు సాగండి::

## మున్సిపల్ కమిషనర్ బేబీ & సింగిల్ విండో చైర్మన్ ఎ. షహబుద్దిన్.



**నంది పత్రిక ఆత్మకూరు..** నేడు ఆత్మకూర్ పట్టణంలోని రోజ్ అండ్ రెయిన్బో టైలరింగ్ మరియు కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ వారి ఆధ్వర్యంలో కోచింగ్ తీసుకొని ప్రతిభ కనబరిచిన వారికి సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆత్మకూర్ మున్సిపల్ కమిషనర్ బేబీ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్ మరియు ఆత్మకూర్ సింగిల్ విండో చైర్మన్ షహబుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మహిళలు తమతమ నైపుణ్య అభివృద్ధి చెంది ప్రపంచంలో ముందుకు సాగాలన్నారు. అదేవిధంగా సింగిల్ విండో చైర్మన్ మాట్లాడుతూ మన ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు , విద్య మరియు ఐటి శాఖ మాత్యులు నారా లోకేష్ మరియు శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి ఎక్కువగా ప్రాధాన్యత ఇచ్చేది మహిళలకే అని, స్త్రీలు ఇంటి పనులకే పరిమితం కాకుండా స్త్రీ శక్తిగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ మేనేజర్ జిలాని బి, తెలుగుదేశం పార్టీ నాయకులు సుబ్బరాజు, మోహన చౌదరి, పర్వీన్, ఆశబి తదితరులు పాల్గొన్నారు



# బండి ఆత్మకూరు ఆరోగ్య కేంద్రంలో కుష్టు పై అవగాహన



**బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 11 :** బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం కుష్టు పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు సబిత భావన రెడ్డిలు మాట్లాడుతూ, చర్మంపై పాలిపోయిన లేదా రాగిరంగం మచ్చలు ఏర్పడటం,ఆ మచ్చలపై స్పర్శ లేకపోవడం,నొప్పి తెలియకపోవడం, చేతులు కాళ్లలో తిమ్మిర్లు, కండరాలలో బలహీనత చర్మం దళసరిగ మారడం వంటి లక్షణాలు ఉంటాయని పేర్కొన్నారు. కుష్టు అంటువ్యాధి కాదని ప్రజలు దీని గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలకు వైద్యాధికారులు పరీక్షలు నిర్వహించారు. ఆశ వర్కర్లు ఇంటింటికి వెళ్లి 525 మంది ప్రజలకు పరీక్షలు నిర్వహించారు. కుష్టు వ్యాధికి సంబంధించి ఎలాంటి లక్షణాలు ఉన్నా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గరకు వచ్చి పరీక్షలు చేయించు కోవాలని వైద్యాధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ లక్ష్మీదేవి హెల్త్ సూపర్వైజర్ రవికుమార్ ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



# పిహెచ్ సిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా మలేరియా అధికారి.



**బేతంచెర్ల సెప్టెంబర్ 11 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలం ఆర్ఎస్. రంగాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును శుక్రవారం జిల్లా మలేరియా అధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ రంగాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా కుష్ఠ వ్యాధిని గుర్తించే కార్యక్రమం ఈ నెల సెప్టెంబర్ 11 నుండి 24 వరకు జరిగే కుష్ట వ్యాధిని గుర్తించే కార్యక్రమం,ఏవిదంగా జరుగుతుందని అరా తీశారు.ఆర్ఎస్. రంగాపురం గ్రామములో ఇల్లిల్లు తిరిగి కుష్ఠ వ్యాధి లక్షణాలు వ్యాపించే విధానంను వివరిస్తూ ప్రజలకు తెలియ జేశారు.మరియు ఆరోగ్య కేంద్రం ను సందర్శించి, ప్రజలకు అందించే వైద్య సేవలు మరియు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అబ్దుల్ అలీం, డాక్టర్ ముర్తుజావలి,సూపెర్వైజర్ గఫార్, ధరుణమ్మ,రాజ్యలక్ష్మి,హెల్త్ అసిస్టెంట్స్ రామాంజనేయులు,విజయ్,ఎఎన్ఎం సుగుణ,ఆశా కార్యకర్త నాగేంద్ర లక్ష్మి పాల్గొన్నారు.

# తపాలా బీమా పథకాలు కుటుంబానికి ధీమా



**మహానంది సెప్టెంబర్ 11 (నంది పత్రిక):–** తపాల బీమా పథకాలు కుటుంబానికి ధీమా అని నంద్యాల సబ్ డివిజన్ పోస్టల్ శాఖ ఏఎస్పి సుబ్బరాయుడు తెలిపారు.మహానంది మండలం తిమ్మాపురంలో గ్రామీణ తపాలా జీవిత బీమా క్లెయిమ్ మొత్తాన్ని అధికారులు కేవలం 10 రోజుల్లో పరిష్కరించారు. పాలసీదారు నూలు నాగేశ్వరమ్మ మరణించడంతో నామినీ అయిన ఆమె కుమారుడు నూలు రంగమధుకు రూ.5,92,000 చెక్కును అందజేశారు. తపాలా బీమా పథకాలు అత్యంత నమ్మకమైనవని, తక్కువ ప్రీమియంతో ఎక్కువ బోనస్ ఇస్తాయని అన్నారు.ఈ బీమాను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అలాగే పోస్టల్ శాఖ ప్రవేశ పెట్టిన పథకాలను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ పి ఎం రహిమాన్, ఎం ఓ రామ శేశిరెడ్డి,పోస్టల్ శాఖ సిబ్బంది ఖాజా, మద్దిలేటి, ఖాదర్ భాష, తదితరులు పాల్గొన్నారు.

# అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి



**మహానంది సెప్టెంబర్ 11 (నంది పత్రిక):–** మన అప్రమత్తతే మనకు రక్షణ అని,తెలియని వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని శక్తి టీం హెడ్ కానిస్టేబుల్లు డిఎన్ ప్రసాద్, వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం తమ్మడపల్లె గ్రామంలోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినిలకు ఆత్మరక్షణ పద్ధతులు, శక్తి యాప్, నో టచ్, సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ.. అపరిచితు లతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు సురక్షితంగా జీవించాలంటే, ఆత్మ రక్షణ విద్యలు తప్పక తెలుసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాలో కర్నూలు జిల్లాగా ప్రకటించాలి

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం

**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏఐకేఎస్ జాతీయ సమితి పిలుపులో భాగంగా శుక్రవారం చేతి వృత్తిదారుల సమైక్య, కౌలు రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏఐకేఎస్ కల్లూరు మండల కార్యదర్శి బి బి రాముడు అధ్యక్షతన శుక్రవారం కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ముందు కర్నూలు జిల్లాను తక్షణమే కరువు జిల్లాగా ప్రకటించాలి అని ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏఐకేఎస్ రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ హాజరై వారు మాట్లాడుతూ రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, చేతివృత్తిదారులను ఆదుకునేందుకు ప్రత్యేక కరువు ప్యాకేజీ ప్రకటించాలికర్నూలు జిల్లాలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని తక్షణమే కరువు పరిస్థితులను ప్రకటించి, రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, చేతివృత్తిదారులను ఆదుకునేందుకు ప్రత్యేక కరువు సహాయక చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా సాధారణ వర్షపాతంతో పోలిస్తే భారీ లోటు ఏర్పడి వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిందన్నారు. సకాలంలో వర్షాలు కురవకపోవడంతో అనేక ప్రాంతాల్లో పంటలు సాగు చేయలేని పరిస్థితి ఏర్పడిందని, ఇప్పటికే సాగు చేసిన పంటలు సైతం ఎండుముఖం పట్టాయని ఆవేదన వ్యక్తం చేశారు.వర్షాభావం కారణంగా రైతులు పెట్టుబడులు కోల్పోయి అప్పుల భారంలో కూరుకు పోతున్నారని, వ్యవసాయ కార్మికులకు పనులు లేకపోవడంతో గ్రామాల నుంచి వలసలు పెరుగుతున్నాయని తెలిపారు. చేతివృత్తిదారుల జీవనోపాధి కూడా తీవ్రంగా దెబ్బతిందన్నారు. పశువులకు మేత, తాగునీటి కొరత ఏర్పడకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ప్రధాన డిమాండ్లు తీవ్ర వర్షాభావ పరిస్థితులను జాతీయ విపత్తుగా ప్రకటించి రాష్ట్రానికి ప్రత్యేక కరువు సహాయ ప్యాకేజీ విడుదల చేయాలి.కరువు ప్రాంతాల్లో పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50,000 ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా పరిహారం వెంటనే చెల్లించాలి.పంటలు సాగు చేయలేకపోయిన రైతులు, కౌలు రైతులకు జీవనోపాధి సహాయం అందించాలి.రైతులు, కౌలు రైతుల పంట రుణాలను పూర్తిగా మాఫీ చేయాలి. వాస్తవ సాగుదారులైన కౌలు రైతులను గుర్తించి వారికి ఇన్‌పుట్ సబ్సిడీ, బీమా పరిహారం, రుణ సహాయం అందించాలి. పంటలు ఎండిపోకుండా అవసరమైన నీటిని సరఫరా చేసి, నీటి రవాణా ఖర్చులను ప్రభుత్వమే భరించాలి.కరువు ప్రభావిత గ్రామాల్లో పశువులకు ఉచిత మేత, తాగునీరు అందించాలి. వలసలను అరికట్టేందుకు పెద్ద ఎత్తున ఉపాధి హామీ పనులు ప్రారంభించి ప్రతి కుటుంబానికి తగినంత పని కల్పించాలి.ఉపాధి హామీ కార్మికులకు రోజువారీ వేతనం రూ.700 చెల్లించాలి.బియ్యంతో పాటు 16 రకాల నిత్యావసర సరుకులను ఉచితంగా రేషన్ షాపుల ద్వారా అందించాలి.కరువు ప్రభావిత రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, చేతివృత్తిదారులకు నెలకు రూ.10,000 కరువు పింఛన్ మంజూరు చేయాలి.చేతివృత్తిదారుల రుణాలను రద్దు చేసి, సబ్సిడీతో కొత్త రుణాలు అందించాలి.కరువు ప్రభావిత ప్రాంతాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలి.విద్యార్థుల విద్యా ఫీజులను మాఫీ చేసి, చదువులు కొనసాగించేందుకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాలి.గ్రామీణ యువతకు స్థానికంగా ఉపాధి కల్పించేందుకు వ్యవసాయ అనుబంధ, ఆహార శుద్ధి, చిన్నతరహా పరిశ్రమలను ఏర్పాటు చేయాలి. కర్నూలు జిల్లాలో నెలకొన్న పరిస్థితులను ప్రభుత్వం తక్షణమే సమగ్రంగా పరిశీలించి, కరువు జిల్లాగా ప్రకటించి, సహాయక చర్యలను ప్రారంభించాలి. రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, చేతివృత్తిదారులను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ ఈశ్వర్, ప్రజానాట మండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు నల్లన్న, భద్ర కుమార్, అన్వర్ భాష, సి కుమార్, మహిళా సమైక్య నాయకురాలు కోటమ్మ, మునెమ్మ, పెద్దటేకరు సీనియర్ నాయకులు సీనియర్ రైతు నాయకుడు పుల్లన్న,భాష, డప్పు కళాకారుడు మాణిక్యం, పాల్గొన్నారు.



## గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి నేరుగా వినతులను స్వీకరించి పరిష్కరించిన కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



**కర్నూల్ సిటీ నంది పత్రిక** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు శుక్రవారం కోడుమూరు నియోజక వర్గం శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి తన నివాసం నందు నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో నియోజకవర్గం నలుమూలల నుంచి విచ్చేసిన వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన సమస్యలపై ఎమ్మెల్యే ప్రత్యక్షంగా అర్జీలు స్వీకరించారు అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులతో ఫోన్‌లోనే మాట్లాడి కొన్ని సమస్యలకు తక్షణ పరిష్కారం అందించారు.మరికొన్ని సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు.గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## చౌడేశ్వరి అమ్మవారికి పల్లకి సేవ



**బనగానపల్లె సెప్టెంబర్ 11 నందిపత్రిక** చౌడేశ్వరి దేవస్థానం నందవరం లో శుక్రవారం సందర్భంగా చౌడేశ్వరి అమ్మవారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఆలయ సిబ్బంది, పూజారులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ సీపీ శ్రీశైలం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి



**నంది పత్రిక ఆత్మకూరు..**ఈ సందర్భంగా శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ పార్టీనాయకులు,కార్యకర్తలు ఎలాంటి అధైర్యానికి గురికావాల్సిన అవసరం లేదని, "అధైర్యపడొద్దు.. మీకు అండగా నేనున్నాను" అని భరోసా కల్పించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకునినియోజకవర్గంలోని ప్రతి గ్రామం,ప్రతి మండలంలో పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.నాయకులు,కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీ విజయకేతనంఎగురవేయాలని, నియోజకవర్గంలో మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుని పార్టీ సత్తాచాటాలని అన్నారు.అందరూ సమన్వయంతో కష్టపడి పనిచేస్తే విజయంతమదేనని ధీమా వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ప్రస్తావిస్తూ, ఎన్నికల సమయంలో హామీల పేరుతో ప్రజలను మోసం చేశారని శిల్పా చక్రపాణి రెడ్డివిమర్శించారు. ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీని సంపూర్ణంగా అమలు చేశారో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. శ్రీశైలం రిజర్వాయర్‌లో నీటి మట్టం 870 అడుగుల స్థాయిలో ఉన్నప్పటికీ రాయలసీమ ప్రాంతానికి సాగునీరు అందించలేని దౌర్భాగ్య పరిస్థితినెలకొందని విమర్శించారు. నీటి లభ్యత ఉన్నప్పటికీరైతులకు సాగునీరుఅందకపోవడంబాధాకరమన్నారు.కూటమి ప్రభుత్వ హయాంలో ప్రజలు తాగునీటి కోసం కూడా పోరాటాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని శిల్పా చక్రపాణి రెడ్డి గారు విమర్శించారు. ప్రజల సమస్యలపై వైఎస్ఆర్ సీపీ నిరంతరం పోరాటాలు చేస్తోందని, వైఎస్సార్సీపీ శ్రేణులు, ప్రజల పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం తాగునీటిని విడుదల చేసిందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం వైఎస్ఆర్ సీపీ తరఫున భవిష్యత్తులోనూ నిరంతర పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు.అనంతరం వైసీపీ పార్టీ నాయకులకు ఐడీ కార్డులను శిల్పా చక్రపాణి రెడ్డి పంపిణీ చేశారు. పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేస్తూ వైఎస్ఆర్ సీపీ నియోజకవర్గంలో మరింత బలోపేతం చేయాలని సూచించారు.ఈ విస్తృత స్థాయి సమావేశంలో శ్రీశైలం నియోజకవర్గ నాయకులు శిల్పా భువనేశ్వర్ రెడ్డి మరియు మండల పట్టణ అధ్యక్షులు వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులు సహకరించాలి



**బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 11:** విద్యుత్ సరఫరా లో ఏర్పడుతున్న అంతరాయాన్ని గుర్తించి వినియోగదారులు సహకరించాలని బండి ఆత్మకూరు మండల విద్యుత్తు అసిస్టెంట్ ఇంజనీర్ కంబగిరి విజ్ఞప్తి చేశారు. గ్రిడ్ లో అధిక భారం పడటం వల్ల విద్యుత్తు భద్రతే ప్రధాన లక్ష్యంగా చేసుకొని ఎమర్జెన్సీ లోడ్ రిలీఫ్ పేరిట సరఫరాలో అంతరాయం ఏర్పడుతూ ఉందన్నారు. దీనివల్ల గ్రిడ్ సిద్ధాంతాన్ని కాపాడే అవకాశం ఉంటుందని అన్నారు. విద్యుత్ వాడకం అధికం కావడం వల్ల ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతూ ఉన్నాయని అన్నారు. గ్రిడ్ పై విద్యుత్ వాడకం అధికమైన పరిస్థితుల్లో కొన్ని లైన్ల పై లోడును తగ్గించేందుకు ఎమర్జెన్సీ లోడు రిలీఫ్ ను ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. కొద్దిసేపటి అసౌకర్యానికి పెద్ద ఎత్తున సమస్యను నివారించేందుకు విద్యుత్ అధికారులు జాగ్రత్తలు వహించాల్సి వస్తుందని అన్నారు. బండి ఆత్మకూరు మండలంలో రోజుకు లక్ష 81 వేల యూనిట్లను వాడుకోవాల్సి ఉండగా, విద్యుత్ వాడకం అధికంగా వాడుతూ ఉండటం వల్ల ప్రస్తుతం రెండు లక్షల 17 వేల యూనిట్లను వినియోగదారులు సరఫరాను వినియోగించుకుంటున్నారని అన్నారు. వాడకం అధికం కావడం వల్ల తప్పని పరిస్థితుల్లో లోడ్ రిలీఫ్ ను ఇవ్వాల్సి వస్తుందని అన్నారు. విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడిన తర్వాత వినియోగదారులు వినియోగించుకునే రిఫ్రిజిరేటర్ కూలర్లు ఏసీలను వెంటనే ఆఫ్ చేసుకోవాలని అన్నారు. సరఫరా వచ్చిన పది నిమిషాలకు తిరిగి ఇళ్లలోని స్విచ్లను ఒక్కొక్కటిగా వేసుకోవాలని అన్నారు. లేనిపక్షంలో సరఫరా ఒక్కసారిగా రావడం వల్ల ట్రాన్స్ఫార్మర్లలో లోడు పెరిగిపోయి వినియోగదారులు పెద్ద ఎత్తున నష్టపోవాల్సి వస్తుందని ఏఈ కంబగిరి విజ్ఞప్తి చేశారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్ లో నందవరం ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**మద్రిపాడు సెప్టెంబర్ 11నంది పత్రిక :** మద్రిపాడు మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో నందవరం ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు.మద్రిపాడు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి పోటీల్లో నందవరం ఆదర్శ పాఠశాలకు చెందిన యశ్వంత్,పార్థు,షహనాజ్ లతో కూడిన బృంధం ప్రథమ స్థానాన్ని సాధించి జిల్లాస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ తెలియజేశారు.జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించిన విద్యార్థులకు ఉపాధ్యాయులు,విద్యార్థులు,ఇతర సిబ్బంది అభినందనలు తెలియచేశారు.జిల్లా స్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మరింత గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## అబ్దుల్ సత్తార్ కి నివాళులర్పించిన కోట్ల సూర్య



**డోన్ : నంది పత్రిక సెప్టెంబర్ :11** డోన్ పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు దస్తగిరి తండ్రి అబ్దుల్ సత్తార్ 80 మరణించిన విషయం తెలుసుకున్న గౌరవ డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారి నివాసానికి వెళ్లి మృతదేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే, ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, అల్లాహ్ వారి కుటుంబ సభ్యులకు ఈ తీరని లోటును భరించే మనోధైర్యాన్ని ప్రసాదించాలని దువా చేశారు.

## వినాయక ఘాట్ ను పరిశీలించిన బేతంచెర్ల అధికారులు.



**బేతంచెర్ల సెప్టెంబర్ 11 ( నంది పత్రిక ).** బేతంచెర్ల పట్టణ శివారులో, బేతంచెర్ల కర్నూలుకు పోవు రహదారి ప్రక్కన గల కానుగల వాగు ప్రాంతంలో ఉన్నటువంటి గణేశ్ నిమజ్జన ఘాట్ నందు,గణేష్ నిమజ్జనం కొరకు జరుగే ఏర్పాట్లను బేతంచెర్ల మండల తహసీల్దార్ నాగమణి,బేతంచెర్ల నగర పంచాయితీ కమీషనర్ డి.హరిప్రసాద్, ఎస్సై రమేశ్ బాబు,బేతంచెర్ల అధికారులు శుక్రవారం నాడు పరిశీలించడం జరిగింది.ఈ సంవత్సరం వర్షాలు లేకపోయినా, నిమజ్జనం కోసం నగర పంచాయతీ సహకారంతో,నీటిని విడుదల చేస్తున్నట్లు కమీషనర్ తెలిపారు. వినాయక ఘాట్ వద్ద చెత్తా చెదారం లేకుండా, పారిశుద్ధ్య పనులు చేపట్టారు.ఈ కార్యక్రమంలో గణేశ్ కమిటీ సభ్యులు గౌరు హుస్సేన్ రెడ్డి, వీరారెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లెప్రసీ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి



**డోన్ నంది పత్రిక సెప్టెంబర్ 11**పట్టణం నందు ఈనెల 11వ తేదీ నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే లెప్రసీ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని నంద్యాల జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర రావు అన్నారు. అనంతరం కొండపేట, కొత్తపల్లి,కోట్ల వారి పల్లెలో నిర్వహించే లెప్రసీ సర్వేను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్మంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు, చర్మం పొడిగా ఉండడం, కనుబొమ్మలు వెంట్రుకలు రాలిపోవడం,అరచేతులు అరికాళ్ళలో స్పర్శ కోల్పోవడం వంటి లక్షణాలు ఉన్న వారిని గుర్తించాలని అన్నారు. అనంతరం డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ చెన్నయ్య, హెల్త్ అసిస్టెంట్స్ మధుసూదన్ రావు, ఆనందరావు, అమర్నాథ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా వేడుకలు నిర్వహించాలి : డోన్ డీఎస్పీ శ్రీనివాసులు




**డోన్ : నంది పత్రిక సెప్టెంబర్ 11** వినాయక చవితి వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని డోన్ డీఎస్పీ శ్రీనివాసులు సూచించారు. నంద్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డోన్ పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో వినాయక చవితి సందర్భంగా డీజేలకు పూర్తిగా అనుమతి లేదని స్పష్టం చేశారు. వేడుకల సమయంలో నిబంధనలు ఉల్లంఘించి డీజేలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వినాయక నిమజ్జనం రోజున భక్తులు, నిర్వాహకులు మరింత అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ సూచించారు. ముఖ్యంగా నిమజ్జనం సమయంలో ఒకరిపై ఒకరు కెమికల్ పౌడర్లు చల్లుకోవడం వల్ల కళ్లకు తీవ్ర ప్రమాదం జరిగే అవకాశం ఉందని తెలిపారు. కెమికల్ పౌడర్లను ఉపయోగించకుండా సంప్రదాయ పద్ధతుల్లో వేడుకలు నిర్వహించాలని కోరారు. చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.డోన్ పట్టణంలో సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి, శాంతియుతంగా వేడుకలు నిర్వహించే మండపాలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు డీఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. సంస్కృతి, సంప్రదాయ పద్ధతుల్లో వినాయక చవితి వేడుకలు నిర్వహించే వారికి బహుమతులతో పాటు విందు ఏర్పాటు చేస్తామని తెలిపారు.నిమజ్జనం రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసు కోకుండా నిర్వాహకులు ముందస్తుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. నిమజ్జనం కోసం అవసరమైన వాహనాలు, విద్యుత్, భద్రతా ఏర్పాట్లు, ఇతర సౌకర్యాలు సిద్ధంగా ఉన్నాయో ముందుగానే పరిశీలించుకోవాలని తెలిపారు. పోలీసుల సూచనలు, నిబంధనలు పాటిస్తూ భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని డీఎస్పీ శ్రీనివాసులు కోరారు.

## ఫారెస్ట్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి.



**రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 11 (నంది పత్రిక):** ఫారెస్ట్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని రుద్రవరం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ముర్తు జావలి అన్నారు. శుక్రవారం స్థానిక ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ఆవరణలో జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అటవీ రేంజ్ ఆఫీసర్ ముర్తుజావలి మాట్లాడుతూ అటవీ అమరవీరుల దినోత్సవం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించి, అడవులను, వన్యప్రాణులను ఐకమత్యంతో, చిత్తశుద్ధితో రక్షించాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అనంతరం అటవీ అధికారుల సేవలను స్మరించుకుంటూ అటవీ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఎన్ శ్రీనివాసుల రెడ్డి డి వనిపెంట ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు రామకృష్ణ జి శ్రీనివాసులు, వి,జేమ్స్ పాల్, మాబుఖాన్,బీట్ ఆఫీసర్లు సురేంద్ర గౌడ్, నాగ హుస్సేనయ్య, నరసింహారెడ్డి, సుభాష్ , నగేష్ సిబ్బంది ఉన్నారు



# సి బెలగల్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటన చేసి, కరువు సహాయక చర్యలు చేపట్టాలి,,సిపిఎం



**కర్నూల్ సిటీ నందిపత్రిక** సి బెలగల్ ను కరువు మండలంగా ప్రకటన చేసి, ఖరీఫ్లో నష్టపోయిన రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి జే మోహన్ అన్నారు,,ఈ సందర్భంగా బెలగల్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని,బెలగల్ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల నాయకులు చిన్న అక్బర్ అధ్యక్షతన ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది, అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ వెంకటలక్ష్మి కి ఇవ్వడం జరిగింది,, ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి జే, మోహన్, బెలగల్ సిపిఎం ఖాజా హుస్సేన్, సుందర్ రాజు, రంగన్నలు మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో బేలగల్ మండలం లో వర్షాలు పడక రైతులు వేసిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, మండలంలో అత్యధికంగా పత్తి పంట సాగు చేశారని, పత్తి పంటతో పాటు అన్ని రకాల పంటలు వేసారనీ, వర్షాలు పడకపోవడంతో పత్తి పంట రెండు అడుగులకు మించి పెరగలేదని, దిగుబడి కూడా ఎకరాకు క్వింటం కూడా వచ్చే పరిస్థితి లేదని, ఈ ఎడాది ఖరీఫ్లో బెలగల్ మండలం రైతులు ఎకరాకు 30 వేల నుండి 50 వేల రూపాయల వరకు పంటలపై పెట్టుబడులు పెట్టి నష్టపోయారని,, కౌలు రైతులయితే ఈ పెట్టుబడులే కాకుండా అదనంగా 20 వేల రూపాయలు కౌలు కట్టి మొత్తం 70 వేల రూపాయలు నష్టపోయారని, పంటలపై పెట్టుబడుల కోసం మండలంలోని రైతులు లక్షల రూపాయల అప్పులు చేశారని, వర్షాలు పడకపోవడంతో పంటలు పూర్తిగా దెబ్బ తినడంతో పెట్టిన పెట్టుబడులు రాకపోవడంతో దిక్కుతోచని స్థితిలో రైతులు ఉన్నారని, ఈ కరువు పరిస్థితుల నుండి మండలంలోని రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, రైతుల ప్రభుత్వాలు అని చెప్పుకుంటున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇంతలా కరువు ఉన్న రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించకుండా కరువు సహాయక చర్యలు చేపట్టకుండా కాలయాపన చేస్తున్నదని, ఇటువంటి కరువు పరిస్థితులు రాకుండా నివారించడానికి గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మిస్తే రైతులకు పుష్కలంగా సాగునీరు అందించవచ్చని, ఏటా వందల టీఎంసీలు నీరు పక్కనే ఉన్న తుంగభద్ర నుండి సముద్రంలోకి కలిసిపోతున్నాయని, గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మిస్తే వృధాగా పోయే నీరుని నిలువ చేసుకొని ఇటువంటి కరువు పరిస్థితుల్లో రైతంగానికి సాగునీరు అందించి ఆదుకోవచ్చని,కానీ రాష్ట్ర ప్రభుత్వం గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం గురించి ఎత్తడం లేదని, ఇప్పుడున్న కరువు పరిస్థితుల్లో బెలగల్ మండలాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కరువు మండలంగా ప్రకటన చేసి సహాయక చర్యలు చేపట్టాలని, ఈ ఖరీఫ్లో నష్టపోయిన రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు ఇవ్వాలని, కౌలు రైతులను ఆదుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ప్రజా పంపిణీ ద్వారా ప్రతి కుటుంబానికి 14 రకాల నిత్యవసర సరుకులు ఉచితంగా పంపిణీ చేయాలని, రైతుల అన్ని రకాల పంటల రుణాలను మాఫీ చేయాలని, పశుగ్రాసం విత్తనాలు ఎరువులు ఉచితంగా అందించాలని, మండలంలో అడిగిన వారందరికీ 200 రోజులు ఉపాధి పనులు కల్పించి 700 రూపాయలు రోజు కూలి ఇవ్వాలని, బీమా పరిహారం మండలంలోని ప్రతి రైతుకు అందజేయాలని, గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు,,, కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాముడు, జైలు, రామాంజనేయులు, భాస్కర్, గోపాల్, నాగరాజు, సంతన్న, నాగేష్, వాసు, ప్రభుదాస్,పాల్గొన్నారు.

# ప్రకృతిని పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత.





## కమిషనర్ ఎం.జయకృష్ణ పిలుపు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 'మట్టి గణపతి' పోటీలు.

**తిరుపతి బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 11 నంది పత్రిక** భవిష్యత్ తరాల మనుగడ కోసం ప్రకృతిని పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత అని, చిన్నతనం నుండే పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కలిగి ఉండాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని కాపాడుకుంటూ, ప్రకృతి సిద్ధమైన రీతిలో వినాయక చవితి పండుగను జరుపుకోవాలనే గొప్ప ఆశయంతో తిరుపతి నగరపాలక సంస్థ ఆద్వర్యంలో ఎస్.పి.జె.ఎన్.ఎం. హైస్కూల్, ఎం.జి.ఎం. హైస్కూల్ నందు సుమారు 500 మంది విద్యార్థులతో 'మట్టి వినాయకుల తయారీ, వ్యాసరచన పోటీలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలను పరిశీలించిన కమిషనర్ విద్యార్థుల సృజనాత్మకత చూసి ఆనందం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రకృతి మనకు దేవుడు ఇచ్చిన వరం అని తెలిపారు. భవిష్యత్ తరాల మనుగడకోసం ప్రకృతిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అన్నారు. పార్వతీదేవి సహజసిద్ధమైన నలుగుపిండితో వినాయకుడ్ని చేసిందని తెలిపారు. రసాయన రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను విడిచిపెట్టి, పర్యావరణానికి మేలు చేసే మట్టి గణపతిలని పూజించాలని తెలిపారు. సహజ సిద్ధమైన మట్టి వినాయకులను పూజించడం వల్ల జల వనరులు కలుషితం కాకుండా, పర్యావరణాన్ని కాపాడుకోవచ్చునని తెలిపారు. చిన్నతనం నుంచే పిల్లలలో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహనా పెంపొందిస్తే, సమాజంలో గొప్ప మార్పు వస్తుందని తెలిపారు. వినాయక చవితి ఉత్సవాల్లో తిరుపతి నగరవాసులంతా మట్టి వినాయకులనే ప్రతిష్టించి, పూజించి, తిరుపతిని పర్యావరణహిత నగరంగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని కోరారు. విధ్యార్థులు మట్టిలో విత్తనాలను కలిపి తయారు చేసిన సీడ్ గణపతి ని నిమజ్జనం చేస్తే ఇంటి పెరట్లోనే పూల, పండ్ల మొక్కలు వస్తాయని ఇవి పర్యావరణ సమతుల్యతకు దోహద పడుతాయని తెలిపారు. మీరు చేసిన విగ్రహాలు నిజమైన భక్తికి చిహ్నామని, ఈ విగ్రహాలు మీలో అజ్ఞానం తొలగించి చదువుల్లో మీరు పైకి వచ్చేలా మీకు దేవుడి ఆశీస్సులు ఉంటాయని తెలిపారు. అలాగే నగరంలో ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చిన్నతనం నుండే పరిసరాల పరిశుభ్రతను అలవాటు చేసుకోవాలని విధ్యార్థులకు సూచించారు. పోటీల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.





## మిషన్ సురక్ష కార్యక్రమాల అమలులో కడప "దిశా"కు రాష్ట్రస్థాయి అవార్డు..!!



**కడప, బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 11 నంది పత్రిక:** ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మిషన్ సురక్ష కార్యక్రమాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసినందుకు కడప దిశాకు రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రశంస అవార్డు లభించింది. రాష్ట్రస్థాయిలో నిర్దేశించిన లక్ష్యాలను విజయవంతంగా చేరుకున్నందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ యుగంధర్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ రవిబాబుకు ఈ అవార్డు లభించింది. విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ స్మరణ్ రాజ్ అవార్డును అందజేశారు. కడప జిల్లాలో నిర్వహించిన విస్తృత అవగాహన కార్యక్రమాల ద్వారా మిషన్ సురక్షలో మొదటి 95, మూడవ 95 లక్ష్యాలను సాధించినట్లు అధికారులు తెలిపారు. ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ, అందరి సమష్టి కృషితో సురక్షిత సమాజం దిశగా ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. శుక్రవారం కడప ఎయిడ్స్ నియంత్రణ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ యుగంధర్ రాష్ట్రస్థాయి అవార్డును జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ రవిబాబు, ఉమ్మడి కడప అన్నమయ్య జిల్లాల సమూహ కార్యక్రమాల నిర్వాహకుడు వేంపల్లి భాస్కర్‌కు అందజేసి అభినందించారు. జిల్లాను రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు అధికారులు, సిబ్బంది సమష్టిగా పనిచేయాలని డాక్టర్ యుగంధర్ సూచించారు. మిషన్ సురక్ష కార్యక్రమాల విజయవంతమైన అమలులో కీలక పాత్ర పోషించిన దిశా సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో జిల్లా పర్యవేక్షకుడు ప్రసాద్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



## వినాయక చవితి భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా వేడుకలు నిర్వహించాలి : సిరివెళ్ల ఎస్ఐ మధుసూదన



**సిరివెళ్ల : నంది పత్రిక సెప్టెంబర్ 11** వినాయక చవితి వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని సిరివెళ్ల ఎస్ఐ మధుసూదన సూచించారు. నంద్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సిరివెళ్ల పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో వినాయక చవితి సందర్భంగా డీజేలకు పూర్తిగా అనుమతి లేదని స్పష్టం చేశారు. వేడుకల సమయంలో నిబంధనలు ఉల్లంఘించి డీజేలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక నిమజ్జనం రోజున భక్తులు, నిర్వాహకులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా నిమజ్జనం సమయంలో ఒకరిపై ఒకరు కెమికల్ పౌడర్లు చల్లుకోవడం వల్ల కళ్లకు తీవ్ర ప్రమాదం జరిగే అవకాశం ఉందని తెలిపారు. కెమికల్ పౌడర్లను ఉపయోగించకుండా సంప్రదాయ పద్ధతుల్లో వేడుకలు నిర్వహించాలని కోరారు. చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జనం రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు ముందస్తుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. నిమజ్జనం కోసం అవసరమైన వాహనాలు, విద్యుత్, భద్రతా ఏర్పాట్లు, ఇతర సౌకర్యాలు సిద్ధంగా ఉన్నాయో ముందుగానే పరిశీలించుకోవాలని తెలిపారు. పోలీసుల సూచనలు, నిబంధనలు పాటిస్తూ భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని ఎస్సై మధుసూదన కోరారు.

# డి.యస్.సి.కి, ఏ.పి.పి.యస్.సి కి తేడా తెలియని జగన్,

## నారా లోకేష్ సవాల్ను స్వీకరించి చర్చకు సిద్ధమా! కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు



**కర్నూల్ సిటీ నంది పత్రిక** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ఉపాధ్యాయ పోస్టులను భర్తీచేసి వారికి ఉద్యోగవకాశాలు కల్పించేందుకై డి.యస్.సిని నిర్వహించి ఎంతో పారదర్శకంగా మొత్తం 16వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీచేసిన ఘణత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి, రాష్ట్రవిద్యాశాఖామాత్యులు నారా లోకేష్ కే దక్కిందనీ కర్నూల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తెలియజేశారు. శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పత్రిక లలో మాట్లాడుతూ డి. యస్.సికి, ఏపిపియసిసికి తేడా తెలియని వై. యస్. జగన్మోహన్రెడ్డి విధ్యాశాఖా మంతి నారా లోకేష్ చేసిన ఈ పనిని జీర్ణించుకోలేక, జగన్మోహన్రెడ్డికి ఉపాధ్యాయపోస్టులను భర్తీచేయడం ఏమాత్రం ఇష్టం లేదనీ, అందుకే డి.యస్.సి నిర్వహించేందుకు తేదిని ప్రకటించినప్పటి నుండి నానా యాగి చేశారు, కోర్టులకెక్కారు, అక్కడ చివాట్లు పడ్డారు, అయినా వారికింకా ఉపాధ్యాయులపై కక్షతీరలేదు. ఉపాధ్యాయపోస్టుల నియామకంలో అక్రమాలు జరిగాయనీ లోకేష్ పై నిరాధారమైన నిందులు వేస్తూ, వారి పార్టీ వారిచేత రోడ్లపై ఆందోళను చేయించారనీ, వారి పార్టీ వారు చేసిన ఆందోళనలను దృష్టిలో ఉంచుకొని వారికి కనువిప్పు కల్పించాలన్న ఉద్దేశ్యంతో డి. యస్.సి. ద్వారా ఉపాధ్యాయ పోస్టులు సాధించిన వారంతా భారీ ఎత్తున ప్రదర్శనలు చేసి జగన్ కు మైండ్ బ్లాక్ అయ్యేలా చేశారనీ, దానితో దిక్కుతోచని జగన్మోహన్రెడ్డి నారా లోకేష్ పై రోజుకొక ఆరోపణ చేయిస్తున్నారనీ, జగన్కు లోకేష్ పైన ద్వేశమా, లేక కష్టపడి చదివి మెరిట్ ద్వారా ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయుల పైన ద్వేశమా అని సూటిగా ప్రశ్నించారు. మాట తప్పను మడిమ తిప్పను అనే జగన్రెడ్డి తాను అధికారంలోకి వస్తే ప్రతిసంవత్సరం జాబ్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగాలు భర్తిచేస్తానన్నారు, డి.యస్.సి. నిర్వహిస్తానన్నారు. తన 5 సంవరత్సరాల కాలంలో ఒక్క జాబ్యాలెండర్ కూడా విడుదల చేయలేదు, ఒక్క పోస్టును బర్తిచేయకుండానే పుణ్యకాలం పూర్తిచేసుకున్న ఘణుడు జగన్. జగన్ చేస్తున్న ఆరోపణలపై మంత్రి నారా లోకేష్ బహిరంగ చర్చకు సిద్దంగా ఉన్నాననీ, బయట, మరియు శాసనసభలో, మండలిలో జగన్కు సవాల్ చేశారు. దానిని స్వీకరించలేని ఒక చేతగాని జగన్ నపుంసకుడిలా మాట్లాడుతున్నారనీ ఎద్దేవా చేశారు. ఒక పక్క రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వర్షాభావ పరిస్థితులు ఏర్పడినా అనుకున్న మేరకు ప్రాజెక్టుల ద్వారా నిటిని అందించి, రైతులకు సాగు, త్రాగు నీరందిస్తు రైతుల మన్ననలు పొందతుంటే దానిని జీర్ణించుకోలేక పనిపాటలేని జగన్ కూటమి ప్రభుత్వంపైనా, మంత్రి లోకేష్ పైన, చంద్రబాబు పైన తప్పుడు ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకున్నారనీ, జగన్ ప్రవర్తనతో విసిగి పోయిన కొంత మంది వైసిపి వారు పార్టీని వీడి భయటపడుతున్నారనీ, చివరికి జగన్ ఒక్కడే మిగులుతారనీ, నారా లోకేష్ ఎంతో ఓర్పు, నేర్పుతో రాష్ట్రభివృద్ధిలో పాలుపంచుకుంటుంటే కనీసం పత్రిల వారి ముందుకూడా మాట్లాడలేని జగన్ ఒక చేతగాని వ్యక్తి అని అలాంటి వారి నాయకత్వంలో పనిచేయడానికి వై.సి.పి. వారే ఇష్టపడటం లేదనీ తెలిపారు. జగన్కు ధైర్యముంటే లోకేష్ సవాల్ను స్వీకరించి చర్చకు రావాలనీ, లేని పక్షంలో అసత్య ప్రచారాన్ని ఆపాలనీ, వారు ఇలాగే మాట్లాడే పక్షంలో తగిన మూల్యం చెల్లించకోక తప్పదని హెచ్చరిస్తున్నా.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ఆశీర్వదించండి:: ఆత్మకూర్ సింగల్ విండో చైర్మన్ ఎ. షహబుద్దిన్.

**నంది పత్రిక ఆత్మకూరు..** ఈరోజు శ్రీశైలశాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో మన పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టే కార్యక్రమం"రెండేళ్ల సుపరిపాలన – అభివృద్ధి సంక్షేమం" ఇంటింటా ప్రచారం ఆత్మకూర్ మున్సిపాలిటీ నందు క్లస్టర్ ఇంచార్జ్ & సింగల్ విండో చైర్మన్ షహబుద్దిన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం, స్థానిక శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి చేపట్టిన శాశ్వత అభివృద్ధి పనులను, సంక్షేమం గురించి వివరిస్తూ త్వరలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోకూటమిఅభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు. వీరి వెంట వార్డు అధ్యక్షులు సుబ్బరాజు, పర్వీన్, జిలాని బి తదితరులు పాల్గొన్నారు.



## కర్నూలు మెడికల్ కాలేజీలో ఘనంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి ఈఎన్టీ సదస్సు ప్రీ-కాన్ఫరెన్స్ వర్క్‌షాప్‌లు

**కర్నూలు సిటీ నంది పత్రిక** కర్నూలు మెడికల్ కాలేజీలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఈఎన్టీ (ఈ యన్ టీ ) సదస్సులో భాగంగా మొదటి రోజు ప్రీ-కాన్ఫరెన్స్ వర్క్‌షాప్‌లు, పీజీ విద్యార్థుల పేపర్ ప్రజెంటేషన్లు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ సదస్సుకు 514 మంది వైద్యులు, ఈఎన్టీ నిపుణులు నమోదు చేసుకొని హాజరయ్యారు. మొదటి రోజు కార్యక్రమాల్లో భాగంగా ఈఎన్టీ వైద్యరంగంలో ఆధునిక శస్త్రచికిత్సా పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానంపై వైద్యులకు ప్రత్యక్ష శిక్షణ అందించే విధంగా ఐదు ప్రత్యేక ప్రీ-కాన్ఫరెన్స్ వర్క్‌షాప్‌లు నిర్వహించారు. వీటిలో మ్యానికిన్స్, షీప్ లంగ్, పిగ్ లంగ్‌పై బ్రాంకోస్కోపీ శిక్షణ, షీప్ హెడ్‌పై ఎండోస్కోపిక్ సైనస్ సర్జరీ, షీప్ హెడ్‌పై కోబ్లేషన్ శిక్షణ, ఫేషియల్ ప్లాస్టిక్స్‌పేస్ –ఐ టీ , మ్యానికిన్స్‌పై సియాలెండోస్కోపీ వంటి అంశాలపై ప్రత్యేక వర్క్‌షాప్‌లు నిర్వహించారు. ఈ శిక్షణలు వైద్యులకు ఆచరణాత్మకంగా, ఆధునిక వైద్య సాంకేతికతను పరిచయం చేసే విధంగా సాగాయి. అదేవిధంగా పీజీ విద్యార్థులకు 76 కేస్ ప్రజెంటేషన్లు, 34 కేస్ సిరీస్ ప్రజెంటేషన్లు జరిగాయి. వివిధ క్లిష్టమైన ఈఎన్టీ కేసులపై విద్యార్థులు తమ అధ్యయనాలు, వైద్య అనుభవాలను నిపుణుల సమక్షంలో ప్రజెంట్ చేశారు. ఈ రాష్ట్రస్థాయి సదస్సు ద్వారా ఈఎన్టీ వైద్యరంగంలో వస్తున్న ఆధునిక చికిత్సా విధానాలు, శస్త్రచికిత్సా పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వైద్యులకు అందించడంతో పాటు, వివిధ ప్రాంతాల నుంచి హాజరైన నిపుణుల మధ్య వైద్య పరిజ్ఞానం, అనుభవాల పరస్పర మార్పిడి జరుగుతోంది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంఈ & హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, మెడికల్ కాలేజీ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ హరిచరణ్, ఏపీఎంసీ అబ్జర్వర్ డాక్టర్ సింగరి ప్రభాకర్, ఏపీఎంసీ చైర్మన్ డాక్టర్ నందకిశోర్, స్టేట్ కాన్ఫరెన్స్ ఆర్గనైజింగ్ చైర్మన్ మరియు కర్నూలు మెడికల్ కాలేజీ ఈఎన్టీ విభాగాధిపతి డాక్టర్ హరిక్రిష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి, డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ మహేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# స్థానిక సంస్థల ఎన్నికల పోరు లో కమలం వికసించాలి!





**ప్రతి జిల్లాకు ఒక మున్సిపల్ ఛైర్మన్ దక్కించుకోవాలి**

**కార్యకర్తలు సైనికుల్లా కష్టపడాలని రాష్ట్ర నాయకత్వం దిశానిర్దేశం**

**గుంటూరు పదాధికారుల సమావేశంలో పాల్గొన్న నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు డాక్టర్ అభిరుచి మధు**

**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 11 ( నంది పత్రిక )**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు సాధించడంతో పాటు, బరిలో నిలిచిన ప్రతి చోటా గెలవడమే లక్ష్యంగా బీజేపీ శ్రేణులు సమాయత్తం కావాలని రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చిందని పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ అభిరుచి మధు తెలిపారు. గుంటూరులో ఘనంగా జరిగిన బీజేపీ రాష్ట్ర పదాధికారుల సమావేశంలో డాక్టర్ అభిరుచి మధు ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలు, భవిష్యత్ కార్యాచరణ వివరాలను ఆయన మీడియాకు వెల్లడించారు.

**ఎన్నికల వ్యూహాలపై సుదీర్ఘ చర్చ** జాతీయ సహ సంఘటన ప్రధాన కార్యదర్శి శివప్రకాష్ జీ ముఖ్య అతిథిగా, రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్ మరియు ఇతర అగ్ర నేతల ఆధ్వర్యంలో ఈ ప్రతిష్టాత్మక సమావేశం జరిగిందని మధు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 160 మంది పదాధికారులతో పాటు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఇందులో పాల్గొన్నారు. ప్రధానంగా ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదిన వేడుకల నిర్వహణ, రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలతో పాటు త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు ఆయన పేర్కొన్నారు.

**స్థానిక పోరుకు లక్ష్యాల ఖరారు** స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు రాష్ట్ర నాయకత్వం స్పష్టమైన దిశానిర్దేశం చేసిందని డాక్టర్ అభిరుచి మధు వెల్లడించారు. ముఖ్యంగా మిత్రపక్షాలతో సమన్వయం చేసుకుంటూ.. ప్రతి జిల్లాలో ఒక మున్సిపాలిటీ ఛైర్మన్ పదవిని బీజేపీకి కేటాయించేలా రాష్ట్ర పార్టీ పూర్తి బాధ్యత తీసుకుంటుందని నాయకత్వం స్పష్టం చేసిందన్నారు. అలాగే, ప్రతి మండలం నుంచి కచ్చితంగా ఒక్క ఎంపీటీసీ స్థానాన్ని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో కనీసం ఒక జడ్పీటీసీ స్థానాన్ని కైవసం చేసుకునేలా రాష్ట్ర నాయకత్వం ప్రణాళికలు రచిస్తోందని ఆయన వివరించారు.

**సైనికుల్లా కష్టపడాలి.. సత్తా చాటాలి** పార్టీకి గెలిచే సత్తా మరియు అవకాశం ఉన్న ఏ ఒక్క స్థానాన్ని కూడా వదులుకునే ప్రసక్తే లేదని సమావేశంలో రాష్ట్ర పార్టీ తేల్చిచెప్పినట్లు డాక్టర్ అభిరుచి మధు తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ అసలు బలం ఏమిటో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల ద్వారానే సమాధానం చెప్పాలని నాయకులు పిలుపునిచ్చారన్నారు. లక్ష్య సాధన కోసం క్షేత్రస్థాయిలో ప్రతి కార్యకర్త, నాయకుడు ఒక సైనికుడి వలె అహర్నిశలు కష్టపడాలని రాష్ట్ర నాయకత్వం సూచించినట్లు అభిరుచి మధు స్పష్టం చేశారు.

# వినాయక నిమజ్జనానికి రహదారి సదుపాయాల మెరుగుదల: ఎన్ఎండి ఫయాజ్



**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 11 ( నంది పత్రిక )** వినాయక చవితి, నిమజ్జన కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని నంద్యాల పట్టణంలోని చిన్న చెరువు వద్ద రహదారి సదుపాయాలను మెరుగుపరిచే పనులు చేపట్టారు. ఫరూక్‌నగర్ సమీపంలోని రహదారిలో గుంతలు, ఎత్తుపల్లాలు ఎక్కువగా ఉండటంతో వాటిని సరిచేసి రహదారిని చదును చేసే పనులు కొనసాగుతున్నాయి. సోమవారం వినాయక చవితి పండుగతో పాటు, శుక్రవారం నిర్వహించనున్న వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమానికి పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు చిన్న చెరువు వద్దకు వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా రాకపోకలకు అనుకూలంగా రహదారులను సిద్ధం చేస్తున్నారు. నిమజ్జనానికి వచ్చే వాహనాలు ఆత్మకూరు బస్టాండ్ వైపు నుంచి చిన్న చెరువు వరకు చేరుకునేలా, తిరిగి వెళ్లే వాహనాలు మహానంది రోడ్డు వైపు నుంచి ఫరూక్‌నగర్ సమీపంలోని రహదారి మీదుగా వెళ్లేలా మార్గాలను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో నిమజ్జన సమయంలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించడంతో పాటు భక్తులకు సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ రహదారి అభివృద్ధి పనులను రాష్ట్ర తెలుగుదేశం యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పరిశీలించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉప్పరి సురేష్, ఉప్పరి సుప్రీ,అలీ, ప్రదీప్ రెడ్డి, బడ్డు అచ్చు మొద్దగల్ల విశ్వం రెడ్డి, సర్దార్, హిదాయతుల్లా ,జలాన్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# పిజిఆర్ఎస్ పరిష్కారంలో జిల్లా కలెక్టర్‌కు సీఎం ప్రశంసలు

**ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్న కలెక్టర్ చర్యలు అభినందనీయం**

**సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు జిల్లా కేంద్రంలో ఉచిత భోజన సదుపాయం**

**ప్లాస్టిక్ రహిత విధానంలో స్టీల్ ప్లేట్లు, గ్లాసుల వినియోగం**

**వాగులు, వంకల వద్ద 14 అదనపు కల్వర్టులు/వంతెనలకు మంజూరు**

**కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల బ్యూరో, సెప్టెంబరు 11(నంది పత్రిక):-** ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులపై అధికారులు వేగంగా స్పందిస్తూ, సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపడుతున్న నంద్యాల జిల్లా యంత్రాంగం పనితీరును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో క్షేత్రస్థాయి పరిశీలనకు ప్రాధాన్యతనిస్తూ, వినూత్న విధానాలతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న జిల్లా కలెక్టర్ జి. రాజకుమారిని ముఖ్యమంత్రి అభినందించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం 5వ బ్లాక్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన 8వ కలెక్టర్ల సదస్సు రెండో రోజు సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజలకు కల్పిస్తున్న సౌకర్యాలు, పర్యావరణ పరిరక్షణకు చేపడుతున్న చర్యలు, మౌలిక వసతుల అభివృద్ధి తదితర అంశాలను కలెక్టర్ ముఖ్యమంత్రికి నివేదించారు.



**వాగులు, వంకల వద్ద 14 అదనపు కల్వర్టులు/వంతెనలకు మంజూరు**

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. ఆళ్లగడ్డ మండలం జంబులదిన్నె గ్రామ ప్రజలు వాగు దాటి స్మశాన వాటికకు చేరుకునేందుకు ఇబ్బందులు పడుతున్నట్లు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయగా, క్షేత్రస్థాయిలో పరిశీలించి కల్వర్టు నిర్మాణానికి మంజూరు చేసి పూర్తి చేసినట్లు కలెక్టర్ వివరించారు. ఇదే విధంగా జిల్లాలో ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న వాగులు, వంకలను గుర్తించి అభివృద్ధి చేయడంతో పాటు అదనంగా 14 కల్వర్టులు/వంతెనల నిర్మాణానికి మంజూరు ఇచ్చినట్లు తెలిపారు. మంజూరైన పనుల్లో దాదాపు అన్ని పనులు పూర్తయ్యే దశకు చేరుకున్నాయని కలెక్టర్ సీఎంకు నివేదించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను కేవలం పరిష్కరించడమే కాకుండా, సమస్యకు మూలకారణాన్ని గుర్తించి శాశ్వత పరిష్కారం చూపేలా అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు చేపడుతున్నారని ముఖ్యమంత్రికి కలెక్టర్ వివరించారు.

**సుదూర ప్రాంతాల ప్రజలకు ఉచిత భోజన సదుపాయం**

శ్రీశైలం, పాణ్యం, ఆత్మకూరు, నంద్యాల తదితర సుదూర ప్రాంతాల నుంచి సుమారు 400 మంది ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి రావడానికి రెండు నుంచి మూడు గంటల సమయం పడుతున్న నేపథ్యంలో, జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజలకు భోజనం విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉచిత భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. ప్రజలకు భోజనం అందించడంతో పాటు పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. డిస్పోజబుల్ ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులకు బదులుగా స్టీల్ ప్లేట్లు, స్టీల్ గ్లాసులను వినియోగిస్తూ ప్లాస్టిక్ రహిత విధానాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు సౌకర్యవంతంగా కూర్చుని భోజనం చేసేలా తగిన ఏర్పాట్లు చేసినట్లు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అధికారుల స్పందన, గ్రీవెన్స్ నిర్వహణ విధానం, సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్న జిల్లా యంత్రాంగం పనితీరును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంసించారు.

# కర్నూలు వినాయక ఘాట్‌లో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కేంద్రం ప్రారంభం



**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏ పి పి సి బి ) కర్నూలు ప్రాంతీయ కార్యాలయం, కర్నూలు నగరపాలక సంస్థ సమన్వయంతో, ఏపీపిసిబి ఛైర్మన్ మరియు కర్నూలు జిల్లా కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు, శుక్రవారం కర్నూలు వినాయక ఘాట్ వద్ద ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి కర్నూలు నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ చల్లా ఒబులేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివిధ వినాయక ఉత్సవ కమిటీల ప్రతినిధులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభం అనంతరం పి.వి. కిషోర్ రెడ్డి ముఖ్య అతిథులు మరియు ఇతర ప్రముఖులను సన్మానించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఏపీ పీసీబీ ఆధ్వర్యంలో కర్నూలు ప్రాంతీయ కార్యాలయంలో కర్నూలు మరియు నంద్యాల జిల్లాల్లోని సుమారు 50 పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో నిర్వహించిన మట్టి వినాయక విగ్రహాల తయారీ పోటీలలో విజేతలకు ఉదయం బహుమతులు అందజేశారు. పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించడం, ప్రజలు, విద్యార్థులు మరియు వినాయక ఉత్సవ కమిటీలలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పి ఓ పి ) తదితర పర్యావరణానికి హాని కలిగించే పదార్థాలతో తయారు చేసిన విగ్రహాలను నివారించి, మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్, సీఈఓ , సెట్కూరు ; నారాయణ రెడ్డి, డి సి ఐ యఫ్ , కర్నూలు; వెంకటేశ్వర్లు, డీసీల్ , కర్నూలు; నరేంద్రబాబు, యస్ ఈ ఈ , ఏపీ పీసీబీ , జోనల్ కార్యాలయం, కర్నూలు; జి. నరసింహులు, జె యస్ ఓ , జోనల్ కార్యాలయం, కర్నూలు; అలాగే లయన్స్ క్లబ్, కర్నూలుకు చెందిన రాయపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు. వినాయక చవితి పండుగను పర్యావరణహితంగా జరుపుకోవాలని, పర్యావరణం మరియు జలవనరుల పరిరక్షణ కోసం ప్రజలు అధికంగా మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని ఏపీ పీసీబీ మరియు కర్నూలు నగరపాలక సంస్థ ప్రజలకు విజ్ఞప్తి చేశాయి.

# నూతన పెన్షన్ల దరఖాస్తుల గడువు పెంచాలి

**అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ మంజూరు చేయాలి...సిపిఐ మండల. కార్యదర్శి**

**బనగానపల్లె సెప్టెంబర్ 11నందిపత్రిక** సామాజిక భద్రతా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే గడువును రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల ఆఖరి వరకు పొడిగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మండల కార్యదర్శి శివయ్య పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో శివయ్య మాటాడుతూ అర్హులైన వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, కళాకారులు, మత్స్యకారులు, చేనేత కార్మికులు డప్పు కళాకారులూ చర్మకారుల మరియు ఇతర పేద, బలహీన వర్గాల ప్రజలు దరఖాస్తు చేసుకునేలా ప్రభుత్వం విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని కోరారు. పెన్షన్ల దరఖాస్తు ప్రక్రియకు ప్రభుత్వం విధించిన గడువు తక్కువగా ఉండటంతో అనేక మంది అర్హులు దరఖాస్తు చేసుకోలేకపోయారని సిపిఐ పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లేకపోవడం, సాంకేతిక సమస్యలు, ధ్రువపత్రాల సేకరణలో జాప్యం, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితుల కారణంగా పలువురు అర్హులు దరఖాస్తు చేసుకోలేకపోతున్నారని తెలిపింది. అందువల్ల దరఖాస్తుల స్వీకరణ గడువునుఈ నెల ఆఖరి వరకు పొడిగించాలని, ప్రతి గ్రామం మరియు వార్డు సచివాలయంలో అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించాలని సిపిఐగా విజ్ఞప్తి చేస్తున్నాము అలాగే దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి అర్హతను పారదర్శకంగా పరిశీలించి, అర్హులైన వారికి ఎలాంటి జాప్యం లేకుండా పెన్షన్ మంజూరు చేయాలని సిపిఐ స్పష్టం చేసింది. తిరస్కరించిన దరఖాస్తులకు కారణాలను లిఖితపూర్వకంగా తెలియజేసి, అప్పీల్ చేసుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు పెన్షన్ అనేది దానం కాదని, పేదలు మరియు బలహీన వర్గాలకు ప్రభుత్వం కల్పించాల్సిన సామాజిక భద్రత అని సిపిఐ పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దరఖాస్తుల గడువు పొడిగించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది ఈ కార్యక్రమం లొ సిపిఐ మండల కార్యదర్శి శివయ్య సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు అవుకు మండల కార్యదర్శి నాగంజనేయులు సుబ్బయ్య రాజాక్ బాషా సునీల్ ఆచారి సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు



# కుష్టు వ్యాధికి భయపడవలసిన అవసరం లేదు

## ప్రాథమిక దశలోనే నివారించవచ్చు.

**తొట్టిగారి పల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్.**




**బద్వేల్ సెప్టెంబర్ 11 (నంది పత్రిక ):** కుష్టు వ్యాధికి భయపడవలసిన అవసరం లేదని, ప్రాథమిక దశలోనే నివారించవచ్చని తొట్టిగారిపల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్ అన్నారు. బద్వేల్ మండలంలోని, బాలాయపల్లిలో కుష్టు వ్యాధిపై జరుగుతున్న సర్వేను శుక్రవారం ఆయన పరిశీలించారు. వైద్య సిబ్బందిని వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనుమానితులను పరిశీలించి, వ్యాధి యొక్క లక్షణాలను వారికి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్య అధికారి మాట్లాడుతూ, ఈ సర్వే శుక్రవారం నుంచి ఈ నెల 24వ తేదీ వరకు జరుగుతుందన్నారు. సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి, వివరాలను ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుంది అన్నారు. అనంతరం గ్రామంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం జరిగింది. ఫీవర్ ,లార్వా ఇంటింటి సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి వెంగయ్య మాట్లాడుతూ, దోమల వలన డెంగ్యూ ,మలేరియా, చికెన్ గున్యా, పైలేరియా వంటి వ్యాధులు వస్తాయన్నారు. లార్వాదశలోనే దోమలను అంతం చేయాలన్నారు. అవసరమైన చోట మెడికల్ క్యాంపులను నిర్వహించి, ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ అధికారి శంభు ప్రసాద్ సిహెచ్ఓ, చంద్రావతి, వైద్య సిబ్బంది వీరి జనార్ధన్ రావు, రుక్మిణమ్మ ,పాల్గొన్నారు.



# అటవీ అమరవీరుల త్యాగం మరువలేనిది

**ఫారెస్ట్ రేంజ్ అధికారి రఘునాథరెడ్డి**




**పోరుమామిళ్ల, సెప్టెంబర్ 11 (నంది పత్రిక ) :** అటవీ సంపద, వన్యప్రాణుల సంరక్షణలో విధులు నిర్వహిస్తూ ప్రాణత్యాగం చేసిన అటవీశాఖ సిబ్బంది సేవలను స్మరించుకుంటూ పోరుమామిళ్ల రేంజ్ అధికారి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అటవీ నేరాల నియంత్రణ, అక్రమ కలప రవాణా అడ్డుకట్ట, వన్యప్రాణుల సంరక్షణ, అటవీ ప్రాంతాల పరిరక్షణలో విధులు నిర్వహిస్తూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అమరవీరులు చేసిన త్యాగాలను సిబ్బంది స్మరించుకున్నారు. రేంజ్ అధికారి రఘునాథరెడ్డి మాట్లాడుతూ... అడవులను, వన్యప్రాణులను కాపాడేందుకు వారు ప్రదర్శించిన ధైర్యసాహసాలు, అంకితభావం భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. అటవీ సంపదను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతని, అడవుల పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని అటవీ రక్షణకు మరింత అంకితభావంతో పనిచేస్తామని సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, రాజేష్, సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు, డాగ్ స్క్వాడ్ హోసన్, గురయ్య, ప్రొటెక్షన్ వాచర్లు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతల కన్నీళ్లు తుడిచిన ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి!







**రీ-సర్వే తప్పిదాలకు చెక్.. 80 మంది రైతులకు దక్కిన భూహక్కులు**

**109.43 ఎకరాలు తిరిగి పట్టాగా నమోదు.. స్వయంగా పాస్‌పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**పర్ల గ్రామంలో ఘనంగా 'రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం' ప్రచారం**

**నంది పత్రిక కర్నూలు ప్రతినిధి** గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన అస్తవ్యస్త రీ-సర్వే కారణంగా ఏళ్ల తరబడి భూహక్కులు కోల్పోయి మానసిక వేదన అనుభవిస్తున్న అన్నదాతల సమస్యకు పాణ్యం నియోజకవర్గ శాసనసభ్యురాలు, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరితారెడ్డి శాశ్వత పరిష్కారం చూపారు. ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా పనిచేస్తూ రైతు పక్షపాతిగా మరోసారి తన నిబద్ధతను చాటుకున్నారు.

**ఎండోమెంట్ గండం వీడింది.. పట్టా హక్కు దక్కింది!**

కల్లూరు మండలం పర్ల గ్రామంలో గతంలో ఆన్‌లైన్ వెబ్‌ల్యాండ్-1 లో రైతుల పేరిట స్పష్టమైన పట్టా భూములుగా నమోదై ఉన్న 109.43 ఎకరాల విస్తీర్ణాన్ని.. రీ-సర్వే సమయంలో రెవెన్యూ రికార్డుల్లో తీవ్రమైన సాంకేతిక లోపాలు, తప్పిదాల కారణంగా ఎండోమెంట్ (దేవాదాయ) భూములుగా పేర్కొంటూ వెబ్‌ల్యాండ్-2 లోకి మార్చేశారు. దీంతో గ్రామానికి చెందిన సుమారు 80 మంది రైతులు తమ సొంత భూములపై హక్కులు, క్రయవిక్రయాలు, ప్రభుత్వ రాయితీలు కోల్పోయి తీవ్ర ఆందోళనలో మునిగిపోయారు.

బాధిత రైతులు ఈ విషయాన్ని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా.. ఆమె తక్షణమే స్పందించారు. కర్నూలు జిల్లా కలెక్టర్‌తో ప్రత్యేకంగా సమీక్షించి, క్షేత్రస్థాయి సమగ్ర పరిశీలన జరిపించారు. అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ, సాంకేతిక సమస్యలన్నింటినీ పరిష్కరింపజేశారు. తద్వారా ఆ 109.43 ఎకరాల భూమిని తిరిగి వెబ్‌ల్యాండ్-1 లో పట్టా భూమిగా ఆన్‌లైన్ రికార్డుల్లో నమోదు చేయించి రైతులకు న్యాయం చేకూర్చారు.

**రైతుల మోములో ఆనందం.. పాస్‌పుస్తకాల పంపిణీ**

శనివారం పర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి చేతుల మీదుగా బాధిత 80 మంది రైతులకు నూతన పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేశారు. తమ భూములు తమకు దక్కేలా చేసినందుకు రైతులు భావోద్వేగానికి గురై, ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డికి పాదాభివందనం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "రైతుల కష్టాలు తీర్చడమే మా కూటమి ప్రభుత్వ తొలి ప్రాధాన్యత. రీ-సర్వే పేరుతో గతంలో జరిగిన అన్యాయాలను ఒక్కొక్కటిగా సరిదిద్దుతూ రైతులకు పూర్తి భరోసా కల్పిస్తున్నాం" అని స్పష్టం చేశారు.

**ఇంటింటికీ సంక్షేమం ప్రజల్లో రెండేళ్ల నమ్మకం**

పాస్‌పుస్తకాల పంపిణీ అనంతరం పర్ల గ్రామంలో 'రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమంలో ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి విస్తృతంగా పర్యటించారు. గ్రామంలో ప్రతి గడపకూ వెళ్లి ప్రజల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అమలు చేస్తున్న విప్లవాత్మక సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. అర్హత ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు చేరేలా నిరంతరం కృషి చేస్తామని, నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఆమె ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ ఉన్నతాధికారులు, కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆళ్లగడ్డ ఎంపిడిఓ కార్యాలయంలో ఎన్నికల ఓటర్ల జాబితా ప్రదర్శన



**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 11 నంది పత్రిక,** ఆళ్లగడ్డ మండల పరిధిలోని అన్ని ఎంపీటీసీ ప్రాదేశిక నియోజకవర్గాలకు సంబంధించిన ఫోటోతో కూడిన ఓటర్ల జాబితాను శుక్రవారం ఆళ్లగడ్డ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ నూర్జహాన్ ప్రదర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని ఓటర్ల జాబితాలు ప్రజలకు సులభంగా కనిపించే విధంగా నోటిస్ బోర్డులో ప్రదర్శించామన్నారు. సంబంధిత ఎంపీటీసీ నియోజకవర్గాలకు చెందిన ఓటర్లు తమ పేరు, ఓటరు వివరాలు, ఫోటో మరియు ఇతర సంబంధిత వివరాలను పరిశీలించుకునే అవకాశం కల్పించామన్నారు. సంబంధిత ఎన్నికల చట్టాలు, నిబంధనల ప్రకారం ఎన్నికల అధికారుల ఆదేశాలకు అనుగుణంగా నిర్వహించినట్లు ఆమె తెలిపారు.

## వెలుగోడులో ఓటర్ల జాబితాల ప్రదర్శన



**వెలుగోడు సెప్టెంబర్ 11 (నంది పత్రిక):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్ (నెం. 515/ఎస్ఈసి-బి1/2026, తేదీ: 07.09.2026) ఆదేశాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా శుక్రవారం వెలుగోడు మండల పరిషత్ కార్యాలయంలో ఓటర్ల జాబితాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వెలుగోడు ఇన్చార్జ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంధం మురారి మాట్లాడుతూ, మండల పరిధిలోని అన్ని ఎంపిటిసి ప్రాదేశిక నియోజకవర్గాలకు సంబంధించిన ఫోటోలతో కూడిన ఓటర్ల జాబితాలను ప్రజలకు సులభంగా కనిపించేలా, పరిశీలించుకోవడానికి వీలుగా కార్యాలయంలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. సంబంధిత ఎంపిటిసి నియోజకవర్గాలకు చెందిన ఓటర్లు తమ పేరు, ఓటు వివరాలు, ఫోటో మరియు ఇతర సమాచారాన్ని సరి చూసుకోవడానికి తగిన అవకాశం కల్పించామని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో ఏ ఒక్క ఎంపిటిసి నియోజకవర్గాన్ని గానీ, ఓటర్ల జాబితాను గానీ మినహాయించలేదని మరియు ఎన్నికల అధికారుల ఉత్తర్వులు, నిబంధనలకు అనుగుణంగానే ఈ ప్రదర్శన పూర్తి చేసినట్లు ఆయన ధృవీకరించారు.

## శ్రీ మద్దులేటీ స్వామి దేవస్థానంలో తిరుచ్చి ఉత్సవం.



**బేతంచెర్ల సెప్టెంబర్ 11 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలం ఆర్ఎస్. రంగాపురం గ్రామ పరిధిలో వెలసిన శ్రీ మద్దులేటీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నందు వైభవంగా తిరుచ్చి ఉత్సవంలో భాగంగా, శుక్రవారం శ్రీ స్వామి వారి పల్లకి సేవా కార్యక్రమంను డిప్యూటీ కమీషనర్ మరియు శ్రీ మద్దులేటీ స్వామి దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి ఎం. రామాంజనేయులు అధర్వంలో, ఈ తిరుచ్చి ఉత్సవంను ఘనంగా నిర్వహించడం జరిగింది. దేవస్థాన పురోహితుల వేద మంత్రాలతో, భక్తుల భక్తి కీర్తనలతో, ఆలయ సిబ్బంది తో ఈ తిరుచ్చి ఉత్సవము నిర్వహించడం జరిగింది.

## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి పోటీలు.

**చెకుముకి పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు.**



**బేతంచెర్ల సెప్టెంబర్ 11 ( నంది పత్రిక ).** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాల సందర్భంగా, టాలెంట్ టెస్ట్ ను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి అబ్రహం ప్రారంభించారు. పోటీ పరీక్షలో మండలంలోని మూడు ప్రైవేటు పాఠశాలలు, 12 ప్రభుత్వ పాఠశాలల నుండి 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీ పరీక్షలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రంగాపురం విద్యార్థులు ప్రథమ, సీతారామపురం విద్యార్థులు ద్వితీయ, ముద్దవరం విద్యార్థులు తృతీయ స్థానాలు సాధించారు. అలాగే ప్రైవేట్ పాఠశాలల విభాగంలో శ్రీ నారాయణ విద్యార్థులు ప్రథమ, గ్రేస్ స్కూల్ విద్యార్థులు ద్వితీయ, సెయింట్ ఆన్స్ విద్యార్థులు తృతీయ స్థానాలు సాధించారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు జిల్లా స్థాయిలో ఈనెల 27వ తేదీన జిల్లాస్థాయి పరీక్ష రాయవలసి ఉంటుందని మండల విద్యాధికారి అబ్రాహాంలో తెలిపారు. అలాగే విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని ఇలాంటి కార్యక్రమాలు జనవిజ్ఞాన వేదిక సంస్థ నిర్వహించడం అభినందనీయమని అయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు మనోహర్, వెంకటేశ్వర్లు, నాగరాజు, నాగ శేషుడు మణి బాబు అలాగే పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు సుశీల, సావిత్రమ్మ, కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఇచ్చిన ప్రతి సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా

### ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 11 నంది పత్రిక** ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ శుక్రవారం పట్టణంలోని తమ కార్యాలయంలో నిర్వహించారు ఈ సందర్భంగా గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆళ్లగడ్డ తాలూకా ప్రజలు పలు సమస్యలపై వినతి పత్రాలు ఎమ్మెల్యేకు అందజేశారు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ముఖ్యంగా, ఇల్లు, ఇంటి స్థలాలు, కావాలని, ఆరోగ్య సమస్యలపై వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు ఇచ్చిన వినతి పత్రాలు ఇవన్నీ కచ్చితంగా సంబంధిత అధికారులతో మాట్లాడి, ఒక్కటి త్వరలోనే చేస్తామని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. అలాగే ప్రజలు ఇచ్చిన సమస్యలను ప్రతి ఒక్కటి సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామని, ప్రజలందరికీ సమస్యలు లేకుండా చూసుకుంటామని తెలిపిన ఎమ్మెల్యే అన్నారు



## గండ్లేరు రిజర్వాయర్ వద్ద నీటిని విడుదల చేసిన , ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 11 నంది పత్రిక** మండలంలోని అహోబిలం సమీపానగల గండ్లేరు రిజర్వాయర్ వద్ద తెలుగు గంగ కాల్వకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ప్రస్తుతం ఎల్ నినో ప్రభావంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు, ప్రజలకు అవసరానికి అనుగుణంగా గండ్లేరు రిజర్వాయర్ వద్ద నీటిని వదలడం జరిగిందని, ఈ నీటిని ముందుగా సాగునీటి కోసం కాకుండా తాగునీటి కోసం వాడుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు...గండ్లేరు రిజర్వాయర్ నుండి విడుదలైన ఈ నీటిని ముందుగా చెరువులు, కుంటలు నింపుకోవాలని ఆ నీటిని ముందుగా తాగునీటి కోసం వినియోగించుకోవాలని ఎమ్మెల్యే తెలియజేసారు...గండ్లేరు రిజర్వాయర్ నీటి సామర్థ్యం పెంచుకోవడానికి 40 కోట్లరూపాయలతో ప్రతిపాదనలు సంబంధిత అధికారులకు పంపడం జరిగిందని తెలిపారు... ఈ కార్యక్రమంలో తెలుగు గంగ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళీకృష్ణ, డిఈ గురుమూర్తి, టిడిపి మండల కన్వీనర్ శీలశీ హరికుమార్ రెడ్డి, పత్తి పాపిరెడ్డి ఎస్ ఎల్ వి రమణ ,గూడూరు సంజీరాయుడు, ముకుందాపురం సంజీరాయుడు, తదితరులు ఉన్నారు.



# చైతన్య ప్రచార జాతను ప్రారంభించిన సీపీఎం నాయకులు

**అండర్ వే బ్రిడ్జి నిర్మాణానికి ఆర్అండ్బీ మరియు దక్షిణ మధ్య రైల్వే భాగస్వామ్యంతో రూ.12 కోట్ల నిధులు కేటాయించిన ముందుకు పోని వైనం**

**రైల్వే గేట్ల సమస్య కారణంగా డోన్ పట్టణం రెండు ప్రాంతాలుగా విడిపోయిన పరిస్థితి**

**స్మశాన వాటిక కు పోయే రహదారి**

**డోన్ : నంది పత్రిక సెప్టెంబర్ 11** శుక్రవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో" ప్రజలను చైతన్య ప్రచార జాతను సీపీఎం నాయకులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఎం పట్టణ, మండల కార్యదర్శులు నక్కీ శ్రీకాంత్, రామాంజనేయులు, పట్టణ కమిటీ సభ్యులు చిన్నరహిమాన్ , శివరాం, షేమిమ్ బేగం, శ్రీనివాసులు, నక్కీ హరి మాట్లాడుతూ...డోన్ పట్టణన్నికి మధ్యలో ఉన్న నంద్యాలకర్నూలు రైల్వే గేట్ల సమస్య కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పట్టణంలో ప్రమాదాలకు గురైనవారు, అత్యవసర వైద్య సేవలు అవసరమైనవారు, ప్రసవం కోసం ఆసుపత్రికి వెళ్లే గర్భిణులు, వివిధ ఘటనల్లో గాయపడినవారు ఆసుపత్రికి చేరుకునే సమయంలో రైల్వే గేట్లు మూసివేయబడటంతో అనేక సందర్భాల్లో ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలను కాపాడాలని, నంద్యాలకర్నూలు రైల్వే గేట్ల సమస్యను పరిష్కరించాలని సీపీఎం పార్టీ, ప్రజా సంఘాలు అనేక సంవత్సరాలుగా పోరాటాలు నిర్వహించాయని తెలిపారు. రైల్వే గేట్ల సమస్య కారణంగా డోన్ పట్టణం రెండు ప్రాంతాలుగా విడిపోయిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. కొండపేట, చిగురుమానుపేట, పాతపేట ప్రాంతాల ప్రజలు రావడానికి కూడా రైల్వే గేట్ల సమస్య వల్ల వెనుకాడుతున్నారని తెలిపారు. ఈ రెండు రైల్వే గేట్ల సమస్య కారణంగా పట్టణ ప్రజలు నేటికీ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కుల, మతాలకు అతీతంగా ఉన్న హిందూ, ముస్లిం, క్రైస్తవ ప్రజలు తమ కుటుంబ సభ్యులు మరణించినప్పుడు అంత్యక్రియల కోసం స్మశాన వాటికలకు వెళ్లే సమయంలో కూడా రైల్వే గేట్లు మూసివేయబడటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పాతపేట కాలనీలో పూర్వం నుంచి ప్రసిద్ధిగాంచిన అమ్మవారి శాల, మాలిక్ బాబా గుడి, శ్రీరాముల దేవాలయాలు ఉన్నాయని, వీటికి ప్రత్యేకమైన ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉందని స్థానిక ప్రజల విశ్వాసమని తెలిపారు. అలాగే కుల, మతాలకు అతీతంగా జరుపుకునే పీర్ల పండుగకు కూడా ప్రత్యేకమైన సంప్రదాయం ఉందన్నారు. పట్టణంలోని వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసే పీర్లు రెండు రైల్వే గేట్ల మధ్యలో ఉన్న దస్తగిరి స్వామి దర్గా వద్దకు చేరుకుని, అక్కడి నుంచి కలిసి వెళ్లే ఆనవాయితీ పూర్వం నుంచి కొనసాగు తోందని తెలిపారు. కానీ రైల్వే గేట్ల సమస్య కారణంగా భక్తులు, ప్రజలు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు వెళ్లే సమయంలో కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సీపీఎం పార్టీ, ప్రజా సంఘాలు, వామపక్ష ప్రజా ఉద్యమాలు అనేక సంవత్సరాలుగా చేసిన పోరాటాల ఫలితంగా గత ప్రభుత్వ హయాంలో అండర్ వే బ్రిడ్జి నిర్మాణానికి ఆర్అండ్బీ మరియు దక్షిణ మధ్య రైల్వే భాగస్వామ్యంతో రూ.12 కోట్ల నిధులు కేటాయించారని తెలిపారు. 01-07-2023న అండర్‌వే బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసినప్పటికీ, ఇప్పటి వరకు నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. శంకుస్థాపన చేసిన శిలాఫలకం సైతం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకునే పరిస్థితి ఏర్పడిందాని అన్నారు. కులం, మతం, పార్టీ, ప్రాంతం అనే తేడాలు లేకుండా డోన్ పట్టణ ప్రజలందరూ నంద్యాల కర్నూలు రైల్వే గేట్ల సమస్య శాశ్వత పరిష్కారం కోసం ఐక్యంగా నిలబడాలని సీపీఎం నాయకులు పిలుపు నిచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అండర్‌వే బ్రిడ్జి నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించి, పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించి పోరాటాలు నిర్వహించి, పాలక ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అనంతరం ప్రజల చైతన్య ప్రచార జాతను పట్టణ కార్యదర్శి నక్కీ శ్రీకాంత్, రామాంజనేయులు, రహిమాన్, షేమిమ్ బేగం, నక్కి హరి, శ్రీనివాసులు, అశోక్ సీపీయం జెండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఇర్ఫాన, లక్ష్మి దేవి, రుక్షన్, నరసింహులు, కిరణ్, రాజ్ కుమార్, పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి



**ఇంటి స్థలాల దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి**

**రీ సర్వే భూ యజమానులు డాక్యుమెంట్లు తప్పనిసరిగా పరిశీలించాలి**

**తహశీల్దార్ లను ఆదేశించిన జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ**

**భీమవరం బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 11 నంది పత్రిక**జిల్లాలో ప్రభుత్వ భూములు పరిరక్షణ పేదలకు ఇంటి స్థలాల దరఖాస్తులు పరిష్కారం రీసర్వే ప్రక్రియ తదితర అంశాలపై జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ గురువారం తన ఛాంబర్ నుండి జిల్లాలోని అందరు ఆర్ డి ఓ, తాహసిల్దారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ భూములు పరిరక్షణ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ భూములను గుర్తించి తొలగించిన ఆక్రమణ ప్రాంతాలలో కొత్త ఆక్రమణలు జరగకుండా తాహసిల్దార్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ఆక్రమణలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధన ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మరియు జిల్లాలో అందరూ తాసిల్దార్లు ఆయా మండలాల్లో హెలిప్యాడ్ నిర్మాణం కొరకు 5 నుండి 10 ఎకరంలు ప్రభుత్వ భూమిని గుర్తించాలని అన్నారు. పేదలు ఇంటి స్థలాలు కొరకు సమర్పించిన దరఖాస్తులను తాహసిల్దార్లు ప్రత్యేక శ్రద్ధ చూపి పరిశీలించాలని అర్హత ఉన్న దరఖాస్తులను ఎటువంటి జాప్యం లేకుండా ఆన్లైన్లో నమోదు చేసి పంపించాలని ఆదేశించారు. రైతులు తమ భూములకు సంబంధించిన వివరాలను ఆన్లైన్లో నమోదు చేసేటప్పుడు భూ యాజమాన్య పత్రాలను ఇతర సంబంధిత డాక్యుమెంట్లు తప్పనిసరిగా పరిశీలించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రానున్న వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా డివిజన్ మరియు ఆయా మండలాల తాహ సిల్దారులు ముందస్తు ఏర్పాట్లను చేయాలని ,సంబంధిత అధికారులతో మీటింగులు పెట్టి సమీక్షించాలని సూచించారు. గణేష్ నిమ్మజ్జన ప్రాంతాల్లో అవసరమైన భద్రతా చర్యలు విద్యుత్ తదితర ఏర్పాటును సమన్వయంతో చేపట్టాలని ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ఈ సందర్భంలో డిఆర్ఓ పి గ్లోరియా,కలెక్టరేట్ ల్యాండ్ సూపరింటెండెం అప్పారావు, శేఖర్, సిబ్బంది ఉన్నారు.



# ప్రత్యేక గ్రీవెన్స్‌కు 136 అర్జీలు

**- ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టి**

**- అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యకు పరిష్కారం**

**- జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య**





**నందిగామ బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 11 నంది పత్రిక**ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో ప్రజల నుంచి 136 అర్జీలను స్వీకరించడం జరిగిందని.. ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టిపెట్టి నాణ్యతతో అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, స్థానిక శాసనసభ్యులు తంగిరాల సౌమ్య అన్నారు. ఒక నెల – ఒక నియోజకవర్గం – నాలుగు పర్యటనలు కార్యక్రమంలో భాగంగా నందిగామ నియోజకవర్గ స్థాయిలో శుక్రవారం ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. నందిగామ–మధిరరోడ్డులోని ఆర్.ఎస్.గార్డెన్స్ నందు జరిగిన ఈ ప్రత్యేక గ్రీవెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య.. అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో మొత్తం 136 అర్జీలు అందగా వీటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 69, పంచాయతీరాజ్‌కు 19, స్వర్ణ గ్రామం–స్వర్ణ వార్డుకు 15, పట్టణ పరిపాలనకు 9, విద్యుత్‌కు 5, సర్వేకు 4, రహదారులు–భవనాల శాఖకు 4, విద్యా శాఖకు 3 అర్జీలు వచ్చాయి. అదేవిధంగా వైద్య ఆరోగ్యం శాఖకు 2, గృహ నిర్మాణం శాఖకు 2, పోలీసు, డ్వామా, రిజిస్ట్రేషన్, కాలుష్య నియంత్రణ శాఖలకు ఒక్కో అర్జీ వచ్చాయి. ఈ అర్జీలను క్షుణ్నంగా పరిశీలించి నాణ్యతతో అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని జేసీ ఇలక్కియ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ప్రజల చెంతకే అధికారులు వచ్చి వారి సమస్యలను తెలుసుకొని వీలైనంత త్వరగా పరిష్కరించే లక్ష్యంతో ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నందిగామ ఆర్‌డీవో అనిల్ కుమార్, పీజీఆర్ఎస్ జిల్లా నోడల్ అధికారి జి.జ్యోతి, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అహోబిలంలోరూ.25 కోట్లతో అభివృద్ధి పనులు





**ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ**

**అహోబిలం క్షేత్రానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం**

**ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**

**ఆళ్లగడ్డ ప్రతినిధి, సెప్టెంబర్ 11 నంది పత్రిక** ఆళ్లగడ్డ మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం అభివృద్ధికి కేంద్రం నుంచి రూ.25 కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. శుక్రవారం అహోబిలం క్షేత్రాన్ని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సందర్శించి అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అహోబిల క్షేత్రంలోభక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం అన్నారు. అహోబిలం పుణ్యక్షేత్రాన్ని దృష్టిలో ఉంచుకొని ఎగువ,దిగువ క్షేత్రాలను అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.25 కోట్ల నిధులను మంజూరు చేసిందని ప్రభుత్వం వెల్లడించింది. దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాల నుంచి వచ్చే భక్తులకు పరిశుభ్రంగా, సుందరంగా, అన్ని సౌకర్యాలతో ఉండేలా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ వివరించారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అహోబిలం పుణ్యక్షేత్రాన్ని రాజకీయ అవసరాలకు మాత్రమే ఉపయోగించుకున్నారని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అహోబిలం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి పనులు చేస్తున్నారని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. కేంద్రం మంజూరు చేసిన రూ.25 కోట్లను ఎగువ, దిగువ అహోబిలం క్షేత్రాల్లో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులకు కేటాయించినట్లు తెలిపారు. అటవీ శాఖ నుంచి వచ్చిన కొన్ని అభ్యంతరాల కారణంగా కొన్ని పనులను తొలగించాల్సి వచ్చినప్పటికీ, అనుమతులు లభించిన పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించినట్లు తెలియజేసారు.దిగువ అహోబిలం రూ.18.7 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు ఇప్పటికే ప్రారంభమైనట్లు తెలిపారు. ఇందులో ఆలయ మ్యూజియం, పార్కింగ్ సౌకర్యాలు, టాయిలెట్ బ్లాకులు, స్ట్రీట్ లైట్లు, మఠాల వద్ద లైటింగ్, సీసీ కెమెరాలు తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఎమ్మెల్యే అఖిలప్రియ తెలిపారు.

**ఎగువ అహోబిలం రూ.3.5 కోట్లతో పనులు**

ఎగువ అహోబిలం ప్రాంతం అటవీ శాఖ పరిధికి సంబంధించిన అంశాల కారణంగా మొదట ప్రతిపాదించిన సుమారు రూ.6.5 కోట్ల పనుల్లో కొన్ని తొలగించాల్సి వచ్చిందని తెలిపారు. ప్రస్తుతం అనుమతి లభించిన మేరకు సుమారు రూ.3.5 కోట్లతో ఆలయానికి ముందున్న మండపాల నిర్మాణానికి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ పనులకు కూడా శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. అహోబిలం అభివృద్ధి విషయంలో భక్తులు, స్థానికులు,

దేవుడిని నమ్ముకుని జీవిస్తున్న కుటుంబాలు, మఠాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి పనులు చేపడతామని ప్రభుత్వం స్పష్టం చేసింది. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు అహోబిలం ప్రాంతాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ శీలం హరికుమార్ పాపిరెడ్డి ,గూడూరు సంజీవరాయుడు, ఎస్ ఎల్ వి రమణ శివారెడ్డి ముకుందాపురం సంజనాయుడు నాగేశ్వరరావు అధికారులు తదితర నాయకులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కృషి

**గుంటుపల్లిలో రూ.45 లక్షలతో డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన**

**మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు**





**ఎన్టీఆర్ జిల్లా, బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 11 నంది పత్రిక** గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి గ్రామంలో మొత్తం రూ.45 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు.గుంటుపల్లి గ్రామంలోని రామకృష్ణానగర్‌లో వివిధ ప్రాంతాల్లో సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి రూ.25 లక్షలు జెడ్పీ 23% జీఎల్ నిధుల ద్వారా, అలాగే అంబేద్కర్‌నగర్‌లో వివిధ ప్రాంతాల్లో సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి రూ.20 లక్షలు జెడ్పీ 15% ఎస్సీ నిధుల ద్వారా కేటాయించినట్లు తెలిపారు. ఈ రెండు పనులకు కలిపి మొత్తం అంచనా విలువ రూ.45 లక్షలు అని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యతనిస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తోందన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందని తెలిపారు. గ్రామాల్లో డ్రెయిన్లు, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఉన్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రభుత్వ నిధులు మంజూరు చేయించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.గుంటుపల్లి గ్రామంలో డ్రెయిన్ల నిర్మాణంతో ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి, సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను సూచించారు.ప్రజల సమస్యలను గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారం చూపించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) గారు, కూటమి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కృషికి ముఖ్యమంత్రి ప్రశంసలు

**పి జి ఆర్ ఎస్ పరిష్కారం లో పశ్చిమగోదావరి జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానం**

**పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్‌లో రాష్ట్రంలోనే పశ్చిమగోదావరి జిల్లా 4వ స్థానం లో నిలిచింది.**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని అభినందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.**

**భీమవరం, బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 11, నంది పత్రిక**

ప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవగా, జిల్లా అధికారుల సేవలపై ప్రజల సంతృప్తిలో రాష్ట్రంలోనే నాలుగవ స్థానంలో నిలిచి జిల్లా ప్రత్యేకతను మరోసారి చాటుకుంది. జిల్లా అభివృద్ధి, సంక్షేమ ఫలాల చేరివేతపై ప్రశంసలు అందుకున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అమరావతి వేదికగా జరుగుతున్న కలెక్టర్ల సమావేశంలో మరోసారి ప్రశంసలు అందుకున్నారు. అమరావతిలో రెండు రోజులపాటు జరుగుతున్న కలెక్టర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సేవలను ప్రత్యేకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. అమరావతి సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన 8వ కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో రాష్ట్రంలోని జిల్లాల పరిపాలనా పనితీరు, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజల సంతృప్తి తదితర అంశాలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పీజీఆర్ఎస్ నిర్వహణలో జిల్లాల పనితీరును సమీక్షించిన ముఖ్యమంత్రి, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్‌లో పశ్చిమగోదావరి జిల్లా రాష్ట్రంలోనే 4వ స్థానంలో నిలిచిందని వెల్లడించారు. పశ్చిమగోదావరి జిల్లా పీజీఆర్ఎస్ పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ విభాగంలో జిల్లాలో పరిష్కారం లో అత్యధిక స్కోర్ సాధించి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని ముఖ్య మంత్రి తెలిపారు. ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరిం చడం, అర్జీలపై నిరంతర పర్యవేక్షణ, అధికారుల బాధ్యతా యుత స్పందన, ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలన వంటి అంశాలపై జిల్లా యంత్రాంగం చూపుతున్న ప్రత్యేక శ్రద్ధకు ఇది నిదర్శనమని ఆయన అభినందించారు.

**ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత**

జిల్లాలో పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చేలా పీజీఆర్ఎస్ వేదికను మరింత బలోపేతం చేయడంతో పాటు, అందిన అర్జీలను సంబంధిత శాఖలకు పంపించి, వాటి పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారన్నారు. ప్రజల నుంచి అందే ఫిర్యాదులపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, నిబంధనల ప్రకారం పరిష్కారం చూపేలా కలెక్టర్ ఆదేశాలు జారీ చేస్తున్నారు. ప్రతి అర్జీకి తగిన ప్రాధాన్యతనిస్తూ, అర్జీదారులకు సంతృప్తికరమైన పరిష్కారం అందించడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తోందన్నారు.ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడటం, సంబంధిత అధికారుల పనితీరును సమీక్షించడం, పరిష్కరించిన అర్జీలపై ప్రజల అభిప్రా యాలను తెలుసుకోవడం వంటి చర్యల ద్వారా పీజీఆర్ఎస్ నిర్వహణలో జిల్లాకు మంచి ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు.ప్రజల విశ్వాసాన్ని చూరగొంటున్న జిల్లా పరిపాలన:– ప్రజల నుంచి అందిన అర్జీలను కేవలం నమోదు చేయడానికే పరిమితం కాకుండా, వాటిపై వాస్తవ పరిస్థితులను పరిశీలించి, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా పరిష్కారం అందించేందుకు అధికారులు కృషి చేస్తున్నారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనం, వేగవంతమైన స్పందనకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా జిల్లా యంత్రాంగం ప్రజల నమ్మకాన్ని పొందుతోంది. పీజీఆర్ఎస్ పనితీరులో పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ జిల్లాలో పరిష్కారం లో ప్రథమ స్థానం చేరుకోవడం జిల్లాలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియపై ప్రజలకు పెరుగుతున్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు.

**కలెక్టర్ కృషికి ముఖ్యమంత్రి అభినందనలు:–** పశ్చిమగోదావరి జిల్లా పీజీఆర్ఎస్ పనితీరును, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రశంసించారు



**రెండవ రోజు కలెక్టర్ల సదస్సు ను జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీక్షిస్తున్న జిల్లా అధికారులు.**






**భీమవరం బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 11 నంది పత్రిక** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం అమరావతి లో నిర్వహించిన రెండవ రోజు కలెక్టర్ల సదస్సులో పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. సదస్సును కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి డ్వామా పిడి డాక్టర్ సి హెచ్ అప్పారావు, డిఆర్ డిఎ పిడి వేణుగోపాల్, సమాచారశాఖ డివిజనల్ పిఆర్ ఒ వి. శేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు వీక్షించారు.








# స్కిల్ ఎడ్యుకేషన్‌లో తూర్పు గంగవరం జెడ్పీ హైస్కూల్ ప్రభంజనం



విద్యార్థుల్లో విద్యతో పాటు వృత్తి నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా అమలు చేస్తున్న స్కిల్ ఎడ్యుకేషన్‌లో తూర్పు గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. మార్చి నెలలో నిర్వహించిన ఒకేషనల్ విద్య పరీక్షల ఫలితాలు, మార్కుల మెమోలు శుక్రవారం విడుదల కాగా పాఠశాలకు చెందిన మొత్తం 43 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై 43 మందీ ఉత్తీర్ణులయ్యారు. దీంతో పాఠశాల 100 శాతం ఉత్తీర్ణతను సాధించింది. స్కిల్ ఎడ్యుకేషన్ ద్వారా విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలపైనే కాకుండా భవిష్యత్తులో ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలకు ఉపయోగపడే వృత్తి నైపుణ్యాలు, ప్రాక్టికల్ నాలెడ్జ్, పని పట్ల అవగాహన, కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి అంశాలపై శిక్షణ అందుతుంది. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే వివిధ రంగాలకు సంబంధించిన ప్రాథమిక నైపుణ్యాలను నేర్చుకోవడం ద్వారా ఉన్నత విద్యతో పాటు ఉద్యోగ అవకాశాలకు కూడా సిద్ధమవుతున్నారు. తూర్పు గంగవరం పాఠశాలలో నిర్వహిస్తున్న ఒకేషనల్ విద్యలో బ్యాంకింగ్ రంగానికి సంబంధించిన విభాగంలో నలుగురు విద్యార్థులు 100/100 మార్కులు, హెల్త్ కేర్ విభాగంలో ఇద్దరు విద్యార్థులు 100/100 మార్కులు సాధించడం విశేషం. మొత్తంగా ఆరుగురు విద్యార్థులు పూర్తి మార్కులు సాధించడం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆనందాన్ని నింపింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.ఎస్.ఆర్.కె. ప్రసాద్ విద్యార్థులను శాలువాలతో సత్కరించి అభినందించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన ఈ ఫలితాలు పాఠశాలకు గర్వకారణమని, ఒకేషనల్ విద్య ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందిస్తూ భవిష్యత్తులో మంచి అవకాశాలను అందిపుచ్చుకునేలా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సుధాకర్, సీనియర్ ఉపాధ్యాయులు పవన్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ఒకేషనల్ ట్రైనర్లు వై. అంజిబాబు,

సిహెచ్. దావీదులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. 100 శాతం ఉత్తీర్ణతతో పాటు ఆరుగురు విద్యార్థులు 100/100 మార్కులు సాధించడం తూర్పు గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఒకేషనల్ విద్యా బోధనలో సాధించిన ఘన విజయంగా నిలిచింది.

# విస్తృత స్థాయి సమావేశం లోబుగ్గన అర్జున్




**డోన్ నంది పత్రిక సెప్టెంబర్ 11** డోన్ పట్టణం వై సి పి కార్యాలయం ఈ రోజు జరిగిన నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం ముఖ్యఉద్దేశం పార్టీ బలోపేతం గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత పటిష్టం చేయడంపై నేతలు చర్చించారు. రాబోయే మున్సిపాలిటీ, స్థానిక సంస్థల ఎన్నికలు, దిశ నిద్దేశం అయన చేశారు. అధికార కోటమీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, ప్రజా సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి, నంద్యాల జిల్లా వాలంటరీ విభాగం అధ్యక్షులు పోస్ట్ ప్రసాద్,జడ్పీటీసీ రాజకుమార్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్,పట్టణ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి , మండల అధ్యక్షుడు సోమేశ్ యాదవ్,మెట్టు వెంకటేశ్వర రెడ్డి, బేతంచర్ల మండల ఎంపీపీ నాగభూషణం రెడ్డి, జాకీర్ హుస్సేన్, కుంచ మద్దిలేటి రెడ్డి,మాజీ కౌన్సిలర్లు,పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌డబ్ల్యూఎస్ కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు మంజూరు పై హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం










మంగళగిరి నగర పరిధిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద రోడ్డుపై జెల్ జీవన్ మిషన్ గ్రామీణ తాగునీటి పనులు పూర్తిచేసిన ఆర్డబ్ల్యూఎస్ కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం చేయడంపై శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు నవ్యాంధ్ర ఆర్డబ్ల్యూఎస్ కాంట్రాక్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ఈ సంవత్సరం మార్చి 31వ తేదీ వరకు పెండింగ్ బిల్లులు అన్నిటినీ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. గత నెలలో ఆందోళన చేసినప్పుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీ మేరకు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇకనుండి ప్రతి నెల బిల్లులు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పినట్లుగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర ఆర్డబ్ల్యూఎస్ కాంట్రాక్టర్ల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ ప్రసాద్,

అధ్యక్షులు కే రామలింగరాజు, గౌరవాధ్యక్షులు పివి బలరామరాజు, కోశాధికారి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న కర్నూలు కలెక్టర్, కర్నూలు ఎస్పీ.



**కర్నూల్ సిటీ నంది పత్రిక** అమరావతిలో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 8వ జిల్లా కలెక్టర్ల సదస్సు రెండో రోజు సమావేశంలో కర్నూలు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఐఏఎస్ , కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు, మహిళల భద్రత, డ్రగ్స్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ తదితర అంశాలపై ముఖ్యమంత్రి అధికారులకు కీలక దిశానిర్దేశం చేశారు.

# స్వీయ ధృవీకరణతో డప్పు కళాకారులు, చర్మకారులు పించన్లు లకు దరఖాస్తు చేసుకోండి



డప్పు కళాకారులు, చర్మకారులకు మంజూరు చేసే పింఛన్లకు సంబంధించి దరఖాస్తులను అర్హత కలిగిన వారు స్వీయ ధ్రువీకరణ పత్రంతో తమ దరఖాస్తులను గ్రామాల్లో సంబంధిత 'స్వర్ణ గ్రామం' (సచివాలయం) ద్వారా సమర్పించవచ్చని మండల అభివృద్ధి అధికారి సత్యప్రసాద్ తెలిపారు. శుక్రవారం యంపిడివో కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో దరఖాస్తుదారుల వివరాలను సంబంధిత డిజిటల్ అసిస్టెంట్ నమోదు చేసి, పింఛన్ దరఖాస్తును ఆన్‌లైన్‌లో సమర్పిస్తారని తెలిపారు. ఆన్‌లైన్‌లో నమోదైన దరఖాస్తులు తదుపరి సంబంధిత వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ పరిశీలనకు వెళ్తాయని, అనంతరం సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు నిబంధనల ప్రకారం పరిశీలిస్తారని తెలిపారు. అర్హతను నిర్ధారించేందుకు అవసరమైన క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించిన అనంతరం, అర్హులైన దరఖాస్తులను తదుపరి ప్రక్రియ నిమిత్తం సంబంధిత ఎంపీడీవో కు పంపించడం జరుగుతుందని వివరించారు. కాబట్టి, డప్పు కళాకారులు, చర్మకారులు పింఛన్ల కోసం సాంఘిక సంక్షేమ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, తమకు సమీపంలోని స్వర్ణ గ్రామం / స్వర్ణ వార్డు సచివాలయాన్ని సంప్రదించి, స్వీయ ధ్రువీకరణతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అర్హత ఉన్నవారు మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దు అని నేరుగా సచివాలయంలో దరఖాస్తులు సమర్పించా లన్నారు. అలాగే ఒంటరి మహిళలు పించన్లు పొందేందుకు 50 ఏళ్ళు కలిగి ఉండాలని తగిన ఆధారాలతో తహశీల్దార్ కార్యాలయం నుంచి సర్టిఫికెట్ పొంది గ్రామ సచివాలయం నుంచి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

**-ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు పోలింగ్ స్టేషన్ల ఖరారుకు**

మండలంలో ఎంపీటీసీ, జడ్పిటిసి లకు సంబంధించిన డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్లో లిస్ట్ కు ఈనెల 14 తుది గడువు అని మండల అభివృద్ధి అధికారి సత్యప్రసాద్ తెలిపారు. ఈ నెల 15న డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్లో ప్రచురణ. ఈనెల 16న రాజకీయ పార్టీలతో ప్రత్యేక సమావేశం. ఈనెల 18న పోలింగ్ స్టేషన్లో తుది జాబితా ప్రచురణ జరుగుతుందని ఆయన తెలిపారు.

# 15 ఎంపీటీసీ స్థానాల ఓటర్ల జాబితా విడుదల --ఎంపీడీవో ఎం.ఫజల్ రహిమాన్




**బేతంచెర్ల సెప్టెంబర్ 11( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలంలోని 15 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన ఓటర్ల జాబితాను బేతంచెర్ల మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ఎం.ఫజల్ రహిమాన్ శుక్రవారం విడుదల చేశారు.త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు, పంచాయతీరాజ్ చట్ట నిబంధనల మేరకు ఓటర్ల జాబితాను ప్రచురించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీడీవో ఫజల్ రహిమాన్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు,పంచాయతీ రాజ్ చట్ట నిబంధనల మేరకు మండలంలోని 15 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన ఓటర్ల జాబితాను సిద్ధం చేసి ప్రచురించినట్లు తెలిపారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓటర్ల జాబితాను రూపొందించినట్లు పేర్కొన్నారు. స్థానిక మండలంలోని ప్రజలు ఓటర్ల జాబితాను పరిశీలించి తమ పేరు,చిరునామా,ఇతర వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో నిర్ధారించు కోవాలని సూచించారు. ఓటర్ల జాబితాలో ఏవైనా తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే,సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు రావాలని ఎంపీడీవో తెలియ జేశారు.

# తాతయ్య--అమ్మమ్మల దినోత్సవం, పర్యావరణహిత వినాయక చవితి వేడుకలు




నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్, చిలకలూరిపేట బ్రాంచ్‌లో తాతయ్య--అమ్మమ్మల దినోత్సవం మరియు పర్యావరణహిత వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తాతయ్యలు, అమ్మమ్మలు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్నారులతో ఆనందంగా గడిపారు. విద్యార్థులు తమ తాతయ్యలు, అమ్మమ్మలకు ప్రత్యేక స్వాగతం పలికి, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు మరియు వినోద కార్యక్రమాలను నిర్వహించారు. తాతయ్యలు, అమ్మమ్మలు చిన్నారులతో కలిసి కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని ఎంతో ఆనందించారు. అనంతరం పర్యావరణహిత వినాయక చవితి సందర్భంగా విద్యార్థులతో మట్టి మరియు పర్యావరణానికి హాని కలిగించని సహజ పదార్థాలతో వినాయక ప్రతిమలను తయారు చేయించారు. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, ప్రకృతిని కాపాడటం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె. శేషగిరి , ఏజీఎం లక్ష్మణ్ రెడ్డి , జెడ్ సి ఓ రిహాని మేడమ్, వైస్ ప్రిన్సిపాల్ వసుంధర మేడమ్ పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె. శేషగిరి మాట్లాడుతూ, పెద్దల పట్ల గౌరవం, కుటుంబ విలువలు మరియు పర్యావరణ పరిరక్షణ వంటి మంచి విలువలను చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో పెంపొందించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. తాతయ్యలు, అమ్మమ్మలు తమ మనవలు, మనవరాళ్లతో కలిసి గడిపిన ప్రతి క్షణాన్ని ఎంతో ఆనందంగా ఆస్వాదిస్తూ, పాఠశాల యాజమాన్యం నిర్వహించిన కార్యక్రమాలను ప్రశంసించారు. కార్యక్రమం విద్యార్థులు, తాతయ్యలు--అమ్మమ్మలు మరియు ఉపాధ్యాయుల సమక్షంలో ఉత్సాహభరితమైన వాతావరణంలో విజయవంతంగా జరిగింది.

# బేతంచర్ల నగర పంచాయతీ పరిధిలో 56 పోలింగ్ స్టేషన్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ.



**బేతంచెర్ల సెప్టెంబర్ 11 ( నంది పత్రిక )** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా బేతంచర్ల నగర పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం కమిషనర్ హరిప్రసాద్ గారి ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. ఇటీవల నగర పంచాయతీ పరిధిలోని 28 వార్డులకు గాను ప్రకటించిన 56 పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితాపై ఉన్న సందేహాలు, సలహాలు మరియు అభ్యంతరాల గురించి సమావేశంలో చర్చించారు.ఈ సమావేశంలో నగర పంచాయతీ అధికారులు టి పి ఓ శబరీష్ గారు మేనేజర్ అబిదా బేగం గారు మరియు ఎలక్షన్ టీం పాల్గొన్నారు



# పోషణ పై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే అంగన్వాడి యొక్క ధ్యేయం



మామిడికుదురు మండలం మామిడికుదురు గ్రామంలో. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో. పోషణ మాసం సందర్భంగా అంగన్వాడి అందించే పోషణ సేవలు సమతుల్య ఆహారం ఆరోగ్య పరిశుభ్రత ర అంశాలపై. శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సూపర్వైజర్ బి అన్నపూర్ణ మాట్లాడుతూ పోషణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని పిల్లలు గర్భిణీలు, బాలింతలు మహిళలకు మెరుగైన పోషకాహారం అందించడంతోపాటు పోషణ పై ప్రజల్లో అవగాహన పెంపొందించటమే అంగన్వాడి యొక్క ధ్యేయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు. ఆయాలు. పిల్లలు తల్లిదండ్రులు .వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శుభ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి

దొనకొండ మండలం, గంగదేవిపల్లి గ్రామములో ఎగ్గొని పెద్ద బాబు కుమార్తెల ఫంక్షన్ లో దర్శి శాసనసభ్యు లు మరియు ప్రకాశం జిల్లా వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పాల్గొని ఆశీర్వదించినారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com